జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :133 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 13 ఫిబ్రవరి 2026










2లో..

## భూ కేటాయింపులపై శాసన మండలిలో వాడీవేడి చర్చ

పెట్టుబడుల రాకుండా వైకాపా కుట్రలు

రియల్ ఎస్టేట్ సంస్థలకు భూ కేటాయింపులు అబద్ధం

క్రెడిబులిటీ ఉన్న ఐదు సంస్థలకే

99 పైసల చొప్పున కేటాయింపు

విపక్ష సభ్యుల ఆరోపణలు తిప్పికొట్టిన మంత్రి లోకేశ్

## తల్లికి వందనంపై మండలిలో మాటల యుద్ధం



2లో..

ఎవరికీ పూర్తిగా రూ. 15 వేలు ఇవ్వలేదన్న బొత్స

ఫీజు రియంబర్స్‌మెంటులో ఎంత ఇచ్చారని నిలదీత

బొత్లస వ్యాఖ్యలను తిప్పికొట్టిన మంత్రి పార్థసారథి

# గవర్నర్ ప్రసంగంపై చర్చ ప్రారంభం

### ఉభయ సభలు నేటికి వాయిదా

అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసన మండలి వాయిదా పడ్డాయి. శాసనసభ వాయిదా పడిన కొద్దిసేపటికే శాసనమండలి సైతం శుక్రవారానికి వాయిదా పడింది. గురువారం ఉదయం రెండు సభలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఇరు సభల్లో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగింది. ఇక శాసన మండలిలో అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. మంత్రి పార్థసారథి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది. ఒకానొక దశలో ఈ ఇరువురు ఒకరిపై ఒకరు ఛాలెంజ్ చేసుకునే వరకు పరిస్థితి వెళ్లింది. దాంతో సభలో తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో శాసన మండలి శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్లు ఛైర్మన్ మోషేన్ రాజు ప్రకటించారు. సమావేశాల ప్రారంభం వేళ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. ఈ సమావేశానికి వైసీపీ ఎమ్మెల్యేలు మొత్తం 11మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా సభలో పెద్దఎత్తున వారు నినాదాలు, నిరసనలు తెలిపారు. సభ ప్రారంభమైన కొన్ని నిమిషాలకే వైసీపీ సభ్యులంతా వాకౌట్ చేశారు. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై గురువారం చర్చ జరిగింది. అనంతరం సభ శుక్రవారానికి వాయిదా పడింది. మరోవైపు బుధవారం నాడు అసెంబ్లీలో వైసీపీ ఎమ్మెల్యేలు అనుసరించి తీరు పట్ల స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

వైసీపీ వాళ్లకి 11 అసెంబ్లీ సీట్లు వచ్చాయని.. అసెంబ్లీకి 11వ తేదీన వచ్చారని.. కేవలం 11 నిమిషాలసేపు సభలో వారు ఉన్నారంటూ స్పీకర్ వ్యంగ్యంగా పేర్కొన్నారు.

## లాటరీ టిక్కెట్ల కేసులో రిమాండ్

### రాజమండ్రి జైలుకు అంబటి తరలింపు



గుంటూరు: వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు కోర్టు మరోసారి 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ మేరకు గుంటూరు స్పెషల్ ప్రిన్సిపల్ కోర్టు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. సంక్రాంతి పండగ వేళ.. సత్తెనపల్లిలో లక్కీ డ్రా పేరుతో బలవంతంగా టికెట్లు కొనుగోలు చేసేలా వ్యవహరించిన కేసులో అంబటి రాంబాబుకు న్యాయమూర్తి ఈ రిమాండ్ విధించారు. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు అంబటి రాంబాబును భారీ బందోబస్తు నడుమ తరలించారు. సంక్రాంతి పండగ వేళ సత్తెనపల్లిలో లక్కీ డ్రా పేరుతో టికెట్లు విక్రయించారు. వీటిని ప్రజలకు వైసీపీ నేత అంబటి రాంబాబు బలవంతంగా విక్రయించేలా చర్యలు చేపట్టినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఆయనపై జనసేన పార్టీకి చెందిన నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో అంబటిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవల సీఎం చంద్రబాబుపై అంబటి రాంబాబు తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. దాంతో రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అంబటిపై పోలీసులకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ మేరకు అంబటిపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అనంతరం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించారు. తాజాగా లక్కీ డ్రా కేసులో ఈ రోజు గుంటూరు కోర్టులో అంబటిని సత్తెనపల్లి పోలీసులు హాజరుపరిచారు. ఆయనకు 14 రోజుల రిమాండ్ విధిస్తూ.. స్పెషల్ ప్రిన్సిపల్ కోర్టు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. దాంతో గుంటూరు నుంచి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు ఆయన్ని తరలించారు.


## సభా వ్యవహారాలు పిల్లలు చూస్తున్నారు

### వారికి మనం ఏం సందేశం ఇవ్వాలో చూడండి: స్పీకర్



అమరావతి: ఏపీ అసెంబ్లీ సమావేశాలు రెండోరోజు కొనసాగాయి. గురువారం ఉదయం శాసనసభ మొదలైన వెంటనే స్పీకర్ అయ్యన్న పాత్రుడు ప్రశ్నోత్తరాలు చేపట్టారు. పలు నియోజకవర్గాల్లో సమస్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇచ్చారు. అనంతరం, నిర్ణీత గడువుకు 10 నిముషాల ముందే ప్రశ్నోత్తరాలు ముగిశాయి. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ.. బుధవారం సభలో వైసీపీ సభ్యులు ప్రవర్తించిన తీరును ప్రస్తావించారు. రాజకీయాలు, చట్ట సభలు, ప్రజాప్రతినిధుల గురించి తెలుసుకుంటారని విద్యార్థులను సభకు పిలిచామన్నారు. ఇలాంటి సమయంలో గవర్నర్ ప్రసంగిస్తుండగా కొందరు సభ్యులు అనుచితంగా వ్యవహరించారని.. కాపీలను చించి విసిరారని తెలిపారు. ఇలాంటివి జరగడం బాధ కలిగించిందంటూ స్పీకర్ ఆవేదన వ్యక్తం చేశారు. 'సభా వ్యవహారాలు చూసే పిల్లలకు మనం ఎలాంటి సందేశం ఇస్తున్నాం. ఇవాళ చాలామంది పిల్లలు సభా వ్యవహారాలు చూసేందుకు వచ్చారు. చట్టసభలు, రాజకీయాలు అంటే పిల్లలకు సానుకూలత ఏర్పడాలని వారిని ఆహ్వానించాం. సభ చూసేందుకు వచ్చిన పిల్లలు ఇక్కడి వ్యవహారాలు చూస్తే ఏమనుకుంటారో ఆలోచించాలి' అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు.

## రక్షణ భూముల బదలాయింపు చేయాలని వినతి



న్యూఢిల్లీ: మూసీ పునరుద్ధరణలో భాగంగా హైదరాబాద్‌లో నిర్మించబోతున్న గాంధీ సరోవర్ ప్రాజెక్ట్‌కు హాజరు కావాలని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సిఎం రేవంత్ రెడ్డి కోరారు. అలాగే ఈ ప్రాజెక్టుకు అవసరమైన రక్షణ భూములను బదలాయించాలని వేడుకున్నారు. ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. గురువారం ఉదయం దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఫిబ్రవరి చివరి వారంలో నిర్వహించే గాంధీ సరోవర్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఈసా.. మూసీ నదుల సంగమ స్థలంలో కార్యక్రమం చేపడుతున్నట్లు రక్షణ మంత్రికి సీఎం వివరించారు. 1948 ఫిబ్రవరిలో మహాత్ముని చితభస్మాన్ని ఈసా.. మూసీ సంగమ స్థలిలో నిమజ్జనం చేశారని కేంద్ర మంత్రికి తెలిపారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు చేపడుతున్నట్లు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు వివరించారు. బాపూఘాట్‌ను ప్రపంచ స్థాయి విద్యా, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, పర్యావరణ చిహ్నంగా నిలపనున్నట్లు కేంద్ర మంత్రికి వివరించారు. అంతకు ముందు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో భేటీ అయ్యారు. రాష్ట్ర రాజకీయాలు, పరిపాలన అంశాలపై పార్టీ పెద్దలతో చర్చించారు. దావోస్ పర్యటన, హార్వర్డ్ శిక్షణ, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన విషయాలను వివరించారు. రేవంత్ రెడ్డి కొందరు కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి సంబంధించిన సమస్యలను వారి దష్టికి తీసుకెళ్తారని అధికార వర్గాలు తెలిపాయి. పార్లమెంటుకు వెళ్లి ఎంపీలను కలిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# తల్లికి వందనంపై మండలిలో మాటల యుద్ధం

అమరావతి: తల్లికి వందనంపై శాసన మండలిలో మాటల యుద్ధం నడిచింది. శాసన మండలిలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మంత్రి పార్థసారథి – వైకాపా నేత బొత్స సత్యనారాయణ మధ్య వాడీవేడి చర్చ జరిగింది. పరస్పరం సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకున్నారు. తల్లికి వందనం కింద ప్రభుత్వం ఎవరికీ పూర్తిగా రూ. 15 వేలు ఇవ్వలేదని బొత్స అన్నారు. 15 శాతం మందికి తల్లికివందనం కింద కేవలం రూ. 7–8 వేలే చెల్లించారని చెప్పారు. ఏ నియోజకవర్గంలోనూ తల్లికి వందనం కింద పూర్తి డబ్బు చెల్లించలేదని బొత్స పేర్కొన్నారు. సభను తాను తప్పుదోవ పట్టించినట్లు రుజువు చేస్తే క్షమాపణ చెబుతానని చెప్పారు. మండలిలో గవర్నర్ ప్రసంగంపై టీడీపీ.. ధన్యవాదాల తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. తీర్మానంపై చర్చలో వైఎస్సార్‌సీపీ సభ్యులు సంధించిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక మంత్రి పార్థసారథి ఎదురుదాడికి దిగారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు మొత్తం ఇచ్చారా? అంటూ శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ నిలదీశారు. 80 శాతం మందికి పైగా విద్యార్థులకు ఏడు నుంచి ఎనిమిది వేల రూపాయల మాత్రమే ఇచ్చారని.. రికార్డుల ప్రకారమే మాట్లాడుతున్నామని తెలిపారు. 'నేను మాట్లాడిన మాటలు తప్పైతే రికార్డుల నుంచి తొలగించండి. నేను చెప్పింది వాస్తవమోకాదో మీ అధికారులతో విచారణ చేయించండి. తప్పు నాదైతే సభకు క్షమాపణ చెప్పడానికి నేను సిద్ధం' అంటూ బొత్స సవాల్ విసిరారు. తానూ 15 ఏళ్లు మంత్రిగా పనిచేశానని.. మీరు మాకు సభా సాంప్రదాయాలు నేర్పించాల్సిన అవసరం లేదని బొత్స పేర్కొన్నారు. విపక్ష నేత బొత్స చేసిన ఛాలెంజ్‌ను స్వీకరించేందుకు తాము సిద్ధమని మంత్రి పార్థసారథి వెల్లడించారు. 48 లక్షల మందికి 'అన్నదాత సుఖీభవ' ఇవ్వలేదని అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. ఒక్క రైతుకు కూడా రూ. 20 వేలు ఇవ్వలేదని వైకాపా సభ్యులు చెప్పడం సరికాదన్నారు. మైక్ ఉంది కదా అని ప్రభుత్వంపై బురదజల్లి.. ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని మంత్రి సూచించారు. చర్చ అనంతరం శాసనమండలి శుక్రవారానికి వాయిదా పడింది.



సభ అనంతరం బొత్స సత్యనారాయణ అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ.. ప్రశ్నోత్తరాల్లో రెండు అంశాల పై చర్చ నడిచిందన్నారు. భూములు 99 పైసలుకే ఇవ్వడం పై ప్రశ్నించామని.. కానీ ప్రభుత్వం నుంచి సరైన సమాధానం రాలేదని తెలిపారు. వైఎస్సార్ హయాంలోనే విశాఖలో ఐటీని అభివృద్ధి చేశాం.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం 99 పైసలుకే భూములిస్తానంటోంది.. ఎందుకు కంపెనీలతో లాలూచీ పడి భూములివ్వాలంటూ బొత్స ప్రశ్నించారు. వైఎస్ జగన్ హయాంలోనే అదానీ డేటా సెంటర్ వచ్చింది. సీఎం కుటుంబ సభ్యులు 5 వేల కోట్ల భూములు కబ్జా చేశారు. 5 వేల కోట్లు కాదు వెయ్యి కోట్ల భూములే తమ వద్ద ఉన్నాయని గీతం సంస్థ చెబుతోంది. వేల కోట్ల భూములు కబ్జా చేయడమేంటి?. పెన్షన్లపై ప్రశ్నిస్తే ప్రభుత్వం వద్ద నుంచి సమాధానం లేదు. గవర్నర్ ప్రసంగంపై అధికారపార్టీ సభ్యులు డబ్బాలు కొట్టారు. ప్రతీ ఒక్కరికీ 15 వేలు తల్లికం వందనం ఇస్తామన్నారు. తల్లికి వందనం అందరికీ ఇచ్చారా అని ప్రశ్నిస్తే సమాధానం లేదు.తల్లికివందనం డబ్బులో పూర్తిగా తల్లుల ఖాతాల్లో జమ కాలేదు. చాలామంది ఖాతాల్లో ఏడెనిమిది వేలే జమ అయ్యాయి. మేం చెప్పిన విషయాలు అవాస్తవమని నిరూపిస్తే మా వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటామని చెప్పా. మేం వేసిన ప్రశ్నకు అడ్డగోలుగా మంత్రి సమాధానం చెబుతున్నారు. 15 ఏళ్లు నేను కూడా మంత్రిగా చేశా. మేం బాధ్యతారాహిత్యంగా వివరాలు లేకుండా ఏ విషయాన్ని ప్రశ్నించం. ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకోవాలి.

మీకు చేతనైతే మీ అధికారులతో ఎంక్వైరీ చేయించండి. మేం చెప్పింది అసత్యమని నిరూపించండి. ఈ సమావేశాలు ముగిసేలోపు తల్లికి వందనం బకాయిలను పూర్తిగా చెల్లించాలి. ప్రతిపక్షం చెప్పిన విషయాలను కనీసం పరిగణలోకి తీసుకోవడం కూడా ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదు. ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు చాలా బాధ కలిగిస్తున్నాయి. ఈ ప్రభుత్వం వచ్చాక కొత్తదా ఒక్క వితంతు పెన్షన్ కూడా ఇవ్వలేదు. గత వైఎస్సార్‌సీపీలో ఏడాదికి రెండు సార్లు కొత్త పెన్షన్లు ఇచ్చాం. కానీ ఈ ప్రభుత్వం ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇవ్వలేదని బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# భూ కేటాయింపులపై శాసన మండలిలో వాడీవేడి చర్చ

అమరావతి:రాష్ట్రానికి పెట్టుబడులు రాకూడదని వైకాపా కుట్రలు చేసిందని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. పరిశ్రమలకు భూ కేటాయింపులపై శాసన మండలిలో వాడీవేడి చర్చ జరిగింది. కంపెనీల పేరిట రియల్ ఎస్టేట్ సంస్థలకు అప్పనంగా భూములను కట్టబెట్టారంటూ వైకాపా సభ్యులు చేసిన ఆరోపణలను మంత్రి లోకేశ్ తిప్పికొట్టారు. క్రెడిబులిటీ ఉన్న ఐదు సంస్థలకే 99 పైసల చొప్పున భూములు కేటాయించామని.. ఆధారాలు లేకుండా విమర్శలు చేస్తే సహించబోమని లోకేశ్ చెప్పారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్లే 18 నెలల్లో భారీగా పెట్టుబడులు వచ్చాయన్నారు. ఆర్సెలార్ మిత్తల్ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్రకు రానుందని.. దీనికి భూములు కేటాయించామని మంత్రి లోకేశ్ అన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలకు భూములు ఇవ్వడం తప్పా? అని నిలదీశారు. వైకాపా పాలనలో విశాఖకు కనీసం ఒక్క కంపెనీ అయినా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. మండలిలో భూ కేటాయింపులపై వాడివేడి చర్చ నడుస్తోంది. కంపెనీలకు 99 పైసలకు ఎకరం భూములిచ్చారనే అంశంపై వాగ్వాదం నడిచింది. భూములిచ్చినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానని గతంలోనే ఛాలెంజ్ చేశానని, వాళ్లు ఆధారాలు తీసుకురాలేకపోయారని మంత్రి లోకేష్ అన్నారు. క్రెడిబులిటీ ఉన్న కంపెనీలకే భూములు ఇస్తున్నాం అని లోకేష్ స్పష్టం చేశారు. రియల్ ఎస్టేట్ సంస్థలకు భూములు ఎలా ఇస్తారు? అని శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. రహేజా రియల్ ఎస్టేట్ వ్యవస్థ కాదని మంత్రి అచ్చెన్నాయుడు

బదులిచ్చారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ? 'విశాఖను ఐటీ క్యాపిటల్‌గా చేయాలని ప్లాన్ ప్రకారం ముందుకు వెళు తున్నాం. ఇరవై లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఉద్యోగాల కల్పన మా ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వానికి ఆదాయం తగ్గినా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం. ఐటీ రంగంలో ఐదు కంపెనీలలో ఐదు లక్షల ఉద్యోగాల కల్పన మా లక్ష్యం. దేశంలో నే 23.5శాతం పెట్టుబడులు ఏపీకి వస్తున్నాయి' అని అన్నారు. శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. 'వైజాగ్‌లో 2006లోనే ఐటీ ఎకో సిస్టమ్ ఏర్పాటు చేశాం. 2019 వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక అదానీ డేటా సెంటర్ వచ్చింది. వైజాగ్‌లో చంద్రబాబు కుటుంబ సభ్యులకు ఐదు వేల కోట్ల భూములు ఇస్తున్నారు. గీతంకి భూములు కేటాయింపుపై వాక్ ఔట్ చేస్తున్నాం' అని అన్నారు. భూ కేటాయింపుల ప్రశ్నకు ప్రభుత్వ సమాధానానికి నిరసనగా



ఆ ప్రశ్న నుంచి వైసీపీ ఎమ్మెల్సీలు వాకౌట్ చేశారు. శాసనమండలిలో 99 పైసలుకు పరిశ్రమలకు భూములు కేటాయింపుపై వైసీపీ ఎమ్మెల్సీ మాధవరావు ప్రభుత్వానికి ప్రశ్న వేయగా.. ఐదు కంపెనీలకు 99 పైసలకు భూములు కేటాయించినట్లు మంత్రి లోకేష్ తెలిపారు. 'గత 20 నెలల్లో ఏయే కంపెనీలకు 99 పైసలకే భూములు ఇచ్చారు. ఎవరికి ఎన్ని ఎకరాలు ఎంత ధరకు ఇచ్చారో చెప్పలేదు. గతేడాది ప్రారంభమైన కంపెనీలకు కూడా 99 పైసలుకే భూములిచ్చారు. విజయవాడలో రూ.156 కోట్ల పెట్టుబడులకు రూ.600 కోట్ల విలువైన భూములిచ్చారు. అమరావతికి టెండర్లు పిలిచారు. లూలు సంస్థకు ఎందుకు టెండర్లు పిలవలేదు. రూ.3 వేల కోట్ల విలులైన భూమిని రియల్ ఎస్టేట్ సంస్థకు 99 పైసలుకే లీజుకు ఇచ్చారు. రియల్ ఎస్టేట్ సంస్థలు స్థలాలు కొనుక్కోలేవా. 5 వేల కోట్ల విలువైన భూములను విశాఖలోని ఓ విద్యాసంస్థ తమ ఆధీనంలో ఉంచుకుంది. ఆ సంస్థ కేవలం తాము వెయ్యి కోట్ల విలువైన భూమినే ఆక్రమించామని చెప్తోంది. వెయ్యి కోట్ల విలువైతే భూములను ఆక్రమించొచ్చా?' అని ఎమ్మెల్సీ మాధవరావు అడిగారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ? 'ఎంవోయూలన్నీ క్లారిటీగా ఉన్నాయి. 99 పైసలుకి 5 కంపెనీలకు మాత్రమే భూములు కేటాయించాం. కాగ్నిజెంట్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఏఎన్ఎస్సార్ గ్లోబల్, రహేజా, మదర్స్ అండ్ ఇంటర్నేషనల్ కు 99 పైసలుకే భూములిచ్చాం. హైదరాబాద్లో రహేజా మైండ్ స్పేస్లో లక్ష మంది ఐటీ రంగంలో పనిచేస్తున్నారు. రహేజా గ్లోబల్ బిల్డ్ కాపబులిటీ సెంటర్లు నిర్మిస్తుంది. మేం భూములిచ్చిన ప్రతీ కంపెనీ క్రెడిబులిటీ ఉన్నవే. రహేజా వాళ్ళు లక్ష ఎకరాల్లో నిర్మాణాలు చేసి సాఫ్ట్వేర్ కంపెనీలకు అ÷–దదెకు ఇస్తారు. మేము పారదర్శకంగానే వాళ్లకు భూములు ఇస్తున్నాం. దానివల్ల వాళ్లు చేసిన నిర్మాణాల్లో పెద్ద ఎంఎన్సీ కంపెనీలకు ఇచ్చాం తప్ప అయానా.. గయానా కంపెనీలకు ఇవ్వలేదు' అని బదులిచ్చారు.

## రాష్ట్రంలో 44వేలకు పైగా జర్నలిస్టు అక్రిడిటేషన్ కార్డులు

హైదరాబాద్:రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ విధానం, అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటు తదితర అంశాలపై గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి సిపిఆర్‌వో జి. మల్సూర్‌లతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. అక్రిడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి ప్రభుత్వం ముందుగా జి.ఓ. 252 జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. అనంతరం జర్నలిస్టు సంఘాలతో సమావేశమై వారి సూచనలు, అభిప్రాయాలను సవివరంగా పరిగణనలోకి తీసుకొని అవసరమైన సవరణలు చేసి జి.ఓ. 103ను జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ సవరణల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా మరియు డిజిటల్ మీడియా విభాగాల్లో మొత్తం 44,706 అక్రిడిటేషన్ కార్డులు పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. గతంలో సుమారు 23 వేల మందికి మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు ఉండగా, తాజా నిర్ణయంతో దాదాపు 21 వేలకు పైగా కార్డుల సంఖ్య పెరుగుతుందని మంత్రి వివరించారు. 2.50 లక్షల పైగా సర్క్యులేషన్ ఉన్న 8 పత్రికలకు 6,256 కార్డులు, 75 వేల నుండి 2.50 లక్షల వరకు సర్క్యులేషన్ ఉన్న24 పత్రికలకు 17,784 కార్డులు , 25001 నుంచి 75 వేల వరకు సర్క్యులేషన్ ఉన్న 30 పత్రికలకు 3,390, అదేవిధంగా 15001 నుంచి 25000 వరకు సర్క్యులేషన్ ఉన్న 169 చిన్న పత్రికలకు 11,661 , 15వేలలోపు సర్క్యులేషన్ ఉన్న 113 చిన్న పత్రికలకు 226, పీరియాడికల్స్‌కు 624, 20 న్యూస్ ఏజెన్సీలకు 68 అక్రిడిటేషన్‌లు పొందుతాయని తెలిపారు. అలాగే 21 శాటిలైట్ ఛానళ్లకు 4,431 కార్డులు, 8 జాతీయ ఛానల్స్‌కు 32, వంద లోకల్ కేబుల్ ఛానళ్లకు 200 ,డిజిటల్ మీడియా విభాగానికి 10 కార్డులు మొత్తంగా 44,706 కార్డులు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో 16,056, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో 28,650 మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, అవసరాన్ని బట్టి మరోసారి సమావేశమై తదుపరి చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియా ప్రతినిధుల గౌరవం, భద్రత, సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

## తెలంగాణ జాగృతి పార్టీ పెట్టడం పక్కా

హైదరాబాద్: తాను కచ్చితంగా రాజకీయ పార్టీని స్థాపిస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ పేరుతోనే పార్టీ ఉంటుందని పేర్కొన్నారు. జాగృతి రాజకీయ శక్తిగా మారుతుందని తెలిపారు. స్వీయ అస్థిత్వం, ఉద్యమ ఆకాంక్షలు, తెలంగాణ వాదాన్ని నిలబెట్టుకోవడం కోసమే రాజకీయ పార్టీని స్థాపిస్తున్నట్లు పేర్కొన్నారు. తమ పార్టీ ఫక్తు రాజకీయ పార్టీగా ఉండదని కుండబద్దలు కొట్టారు. రాజకీయ పార్టీ స్థాపిస్తానంటే.. తనపై దాడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన పక్కన పైరవీకారులు లేరని.. ఎప్పుడూ ఉద్యమకారులే ఉన్నారని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు కవిత. గురువారం నాడు బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కల్యాణమండపంలో జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ జరిగింది. ఈ సభలో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. ఉద్యమకారులను పట్టించుకోలేదు కాబట్టే ఆ పెద్ద మనిషి అధికారం కోల్పోయారంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని పరోక్షంగా విమర్శించారు. గత పాలకులు అహంకారం ఎక్కువై ఓడిపోయారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై విమర్శలు సంధించారు. కేసీఆర్ హయాంలో అసెంబ్లీ ముందు ఉద్యమకారుడు ఆత్మాహుతి చేసుకుని చనిపోయాడన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని సైతం ఉద్యమకారులు బంగ్లా నుంచి బయటకు గుంజుతారని జోస్యం చెప్పారు. తెలంగాణ వచ్చిన తర్వాత 63 సీట్లతో అధికారం ఇస్తే.. అన్ని పార్టీలను విలీనం చేసుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీపై ఆమె నిప్పులు చెరిగారు. ఇక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హయాంలో ప్రజాస్వామ్య విలువలు కాల రాయబడ్డాయన్నారు. ఇందిరా పార్క్ వద్ద ధర్నా చౌక్ ఎత్తేశారని.. సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తే అరెస్టులు చేశారంటూ కవిత ఆందోళన వ్యక్తం చేశారు. అప్పట్లో ఎవర్ని గెలిపించినా.. బీఆర్ఎస్ పార్టీలోకే వెళ్తారన్న పరిస్థితి వచ్చిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత.. చిన్న వారికి లాభం జరగలేదని తెలిపారు. కానీ మెగా కృష్ణారెడ్డి మాత్రమే కుబేరుడు అయ్యాడంటూ వ్యంగ్యంగా అన్నారు. అలాగే ఉద్యమకారులకు న్యాయం చేసే బాధ్యత తీసుకోవాలంటూ ప్రొఫెసర్ కోదండరాంకు ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత సూచించారు. ప్రొ.కోదండరాం, మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తదితరుల లాంటి వారి వల్లే సీఎం రేవంత్ రెడ్డిని ఉద్యమకారులు నమ్మారన్నారు. అయితే రెండేళ్లుగా ఎందుకు మాట్లాడటం లేదంటూ ప్రొ.కోదండరాంను ఈ సందర్భంగా కవిత సూటిగా ప్రశ్నించారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ సంక్షేమ బోర్డు ప్రకటన చేయాలంటూ రేవంత్ ప్రభుత్వాన్ని కవిత డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఉద్యోగాల్లో 25 శాతం కోటాను ఉద్యమకారుల పిల్లలకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.మలిదశ తెలంగాణ ఉద్యమం మొదలైన ఆరేండ్ల తర్వాత కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి పెట్టారని మాజీ ఎమ్మెల్సీ కవిత అన్నారు. 1995లో వరంగల్ డిక్లరేషన్ తో మలిదశ తెలంగాణ ఉద్యమం మొదలైందని ఆమె చెప్పారు. స్వరాష్ట్ర ఉద్యమంలో మారోజు వీరన్న, గద్దర్ లాంటి వారు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ తెలంగాణ గడ్డపై విరామం లేకుండా ఒకదాని తర్వాత మరొక ఉద్యమం కొనసాగుతూనే వచ్చిందన్నారు. 2001లో కేసీఆర్ టీఆర్ఎస్ పెట్టారని, నిప్పుకణికలా మండుతున్న ఉద్యమాన్ని అగ్గిరాజేసిందని అన్నారు. 2014లో తెలంగాణ తెచ్చుకున్నంక ఉద్యమకారులకు దక్కుతదని అనుకున్నమో వారికి న్యాయం జరగలేదు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉద్యమకారులకు సరైన న్యాయం జరగలేదని ఎక్కడైనా ఉద్యమకారులకు పదవులు దక్కితే వారు మిగతా వారిని పురుగులను చూసినట్లు చూశారని విమర్శించారు. 'తెలగాణ ఉద్యమ సమయంలో మనను కొట్టించారో వారు సార్ పక్కనే చేరింద్రు.. కేశవరావు జాదవ్ చనిపోతే ఆయనకు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయా..? జయశంకర్ బొమ్మ కేబీఆర్ పార్కు వద్ద పెట్టాలని నాటి మున్సిపల్ మంత్రి కేటీఆర్ ను పదే పదే అడిగిన.. సుప్రీంకోర్టు తీర్పు అడ్డొచ్చింది.. ట్యాంకు బండ్ మీద పెడతామన్న పెట్టుకోలేక పోయినం.. అక్కడున్న ఆంధ్రోళ్ల విగ్రహాలు తీస్తరని అనుకున్నం... తీయకపోతివి.. కనీసం మనోళ్ల విగ్రహాలైన పేట్టకపోతివి.. ఆ బాధ వెంటాడుతూనే ఉన్నది. ఇప్పుడొచ్చినైన ఎవరి బొమ్మలు పెడుతుండో అర్థం కాని పరిస్థితి ఉంది. ఉద్యమానికి వ్యతిరేకంగా గన్ను పట్టుకొని తిరిగిన రేవంత్ రెడ్డిని గెలిపించుకున్నం.. ఆయనకు ఏం సోయి ఉంటది తెలంగాణ అంటే. రవీంద్ర భారతిలో గద్దర్, బిరదరాజు రామరాజు, సుద్దాల విగ్రహాలు ఉండాల్సింది... ఎవరి విగ్రహాలున్నాయి. చేతులో ఉన్నప్పుడు చేసుకోలేదు. ఇప్పుడు మన చేతులో పోరాటం తప్ప ఏమీ లేదు. ఇప్పుడు పోరాడితేనే ఉద్యమ కారులకు న్యాయం జరుగుతుంది.'

# పరిశ్రమలలో అగ్ని ప్రమాదాలపై అప్రమత్తం



హైదరాబాద్: భారీ పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణకు, కార్మికుల భద్రతకు ప్రభుత్వ యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు ఉన్నతాధికారులను ఆదేశించారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు, చర్యలపై స్పష్టమైన ఒక మాన్యువల్ ను సిద్ధం చేయాలని సి.ఎస్ ఆదేశించారు. గురువారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సిగాచి ఇండస్ట్రీస్‌లో జరిగిన దుర్ఘటన పై ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను సంబంధిత అధికారులతో సి.ఎస్ సమీక్షించారు. ఈ ప్రమాదంలో మరణించిన కార్మికుల, బాధిత కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లింపులు, కోర్టు కేసుల పురోగతిపై సంబంధిత విభాగాల ఉన్నతాధి కారులతో సి.ఎస్ సమీక్ష చేశారు. ఈసందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా భారీ, మధ్యతర, చిన్నతరహా పరిశ్రమలలో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలలో వివిధ విభాగాలు సమన్వయంతో తనిఖీలు నిర్వహించుకోవడానికి జాయింట్ ఇన్స్పెక్షన్ టీమ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణకు రెగ్యులర్ మానిటరింగ్ ఉండే విధంగా అధికారులతో తనిఖీ నిర్వహించాలని అన్నారు. జిల్లా స్థాయిలో రెవెన్యూ, పోలీస్, పరిశ్రమలు, కార్మిక, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, కాలుష్య నియంత్రణ మండలి శాఖల అధికారులతో కూడిన తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి ఆ వివరాలను ఆన్ లైన్ లో పొందుపరిస్తే అన్ని విభాగాల అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని సి.ఎస్ అన్నారు. పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు, భద్రతా ఆడిట్, అలాగే కార్మికుల భద్రతకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని సి.ఎస్ సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సంజయ్ కుమార్, దాన కిషోర్, ÷ర్ సర్వీస్స్ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్, సంగారెడ్డి కలెక్టర్ ప్రవీణ్య, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఈఅఆం) కమిషనర్ శశాంక, కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ రవి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# ఉగాదికి సనత్‌నగర్ టిమ్స్



మంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, డీఎంఈ డాక్టర్ నరేంద్ర కుమార్, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ ఫణీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓపీ రూమ్‌లు, డయాగ్నస్టిక్స్, ఇన్‌పేషెంట్ డిపార్ట్‌మెంట్లు, వార్డులు, ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూల ఏర్పాటుపై మంత్రి ఆరా తీశారు. 1000 బెడ్ల కెపాసిటీతో నిర్మించిన సనత్‌నగర్ టిమ్స్‌లో మౌలిక వసతుల కల్పన తుది దశకు చేరుకుందని అధికారులు మంత్రికి వివరించారు. హాస్పిటల్ అత్యంత కీలకమైన 16 ఆపరేషన్ థియేటర్లు శస్త్రచికిత్సలకు సిద్ధంగా ఉన్నాయన్నారు. రోగ నిర్ధారణ కోసం అత్యాధునిక సీటీ స్కాన్, ఎంఆర్ఐ , డిజిటల్ ఎక్స్–రే మిషన్ల ఇన్‌స్టాలేషన్ పక్రియ పూర్తయ్యిందన్నారు. డయాగ్నస్టిక్స్ యంత్రాలు ఇన్‌స్టాలేషన్ జరుగుతోందన్నారు. మార్చి రెండో వారం నాటికి అన్ని పనులు, ఎక్విప్‌మెంట్ ఇన్‌స్టాలేషన్ పక్రియ పూర్తి చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. హాస్పిటల్ ప్రారంభమయ్యే నాటికి టెక్నీషియన్లకు, సిబ్బందికి ట్రైనింగ్ కూడా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. సనత్‌నగర్ టిమ్స్‌ను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ కార్డియాక్ కేర్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఆర్గాన్ ట్రాన్స్‌ఎ÷–లాంటేషన్‌గా తీర్చిదిద్దాలని గతంలోనే అధికారులకు మంత్రి సూచించారు. ఇందుకు అనుగుణంగా అన్నిరకాల గుండె సంబంధిత ఆపరేషన్లు చేసేలా, అవయవమార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహించేలా క్యాథల్యాబ్స్, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ థియేటర్ల ఏర్పాటుపై మంత్రి ఆరా తీశారు. క్యాథల్యాబ్ ఏర్పాటు పనులు చివరి దశలో ఉన్నాయని, ఓటీలు ట్రయల్ రన్‌కు సిద్ధంగా ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. నగరంలోని నిమ్స్, ఉస్మానియా, గాంధీ హాస్పిటల్‌పై పెరుగుతున్న రోగుల ఒత్తిడిని తగ్గించేందుకు టిమ్స్ సనత్‌నగర్ ప్రధాన భూమిక పోషిస్తుందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. ఆయా హాస్పిటళ్లలో శస్త్రచికిత్సల కోసం నెలల తరబడి వేచి చూస్తున్న రోగులను ఇక్కడికి రిఫర్ చేసి, త్వరితగతిన వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. దీనికి సంబంధించి ఆయా హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు సమన్వయం చేసుకోవాలని మంత్రి సూచించారు. హాస్పిటల్ నిర్వహణకు అవసరమైన ప్రొఫెసర్లు, డాక్టర్లు, నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది నియామక పక్రియపై మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆరా తీశారు. పూర్తిగా కొత్త హాస్పిటల్ అయినందున.. డీఎంఈ, నిమ్స్ పరిధిలోని సీనియర్ డాక్టర్ల సేవలను సనత్‌నగర్ టిమ్స్‌లో వినియోగించుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు. అలాగే, పారిశుధ్యం, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ సేవలను అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ విషయంలో ఇప్పటికే నగరంలోని పలు కార్పొరేట్ హాస్పిటల్స్, నిమ్స్, ఎయిమ్స్‌లో అనుసరిస్తున్న పద్ధతులను డీఎంఈ

నేతృత్వంలోని కమిటీ అధ్యయనం చేసి, నివేదిక అందజేసింది. ఆయా హాస్పిటల్స్‌లో అవలంభిస్తున్న బెస్ట్ ప్రాక్టీస్ విధానాలనే టిమ్స్‌లోనూ అమల్లోకి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. మెడికల్ సర్వీసెస్‌తో పాటు సానిటేషన్, సెక్యూరిటీ వంటి నాన్ మెడికల్ సర్వీసెస్ విభాగాలు కూడా పటిష్టంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. రోగులకు ఓపీ రిజిస్ట్రేషన్ నుంచి డిశ్చార్జి వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ–హెచ్ఎంఐఎస్ (।–ఊఓఎ÷ూ) సాఫ్ట్‌వేర్ ద్వారా సేవలను అనుసంధానించాలని మంత్రి సూచించారు. రోగులకు, వారి సహాయకులకు నాణ్యమైన భోజనం అందించేందుకు సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. మార్చి 15 నాటికి పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న పనులన్నీ పూర్తి చేసి, ఉగాది నాటికి హాస్పిటల్‌ను ప్రారంభానికి సిద్ధం చేయాలని మంత్రి స్పష్టం చేశారు.

# పోలీసులపై దురుసు ప్రవర్తన

## కాంగ్రెస్ నేత జగ్గారెడ్డిపై కేసు నమోదు

సంగారెడ్డి: టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ నేత జగ్గారెడ్డిపై సంగారెడ్డి పోలీసులు కేసు నమోదు చేశారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల విధులకు ఆటంకం కలిగించారంటూ ఆయనపై కేసు నమోదు చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ చర్య తీసుకున్నారు. జగ్గారెడ్డిపై సంగారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో బీఎన్ఎస్ 223, 351, 352, 132, 329 సెక్షన్ల కింద కేసు నమోదు అయ్యింది. బుధవారం సంగారెడ్డి పోలింగ్ బూత్ వద్ద జరిగిన సంఘటనపై ప్రెస్‌నోట్‌లో వివరణ ఇచ్చారు జగ్గారెడ్డి. నిన్న సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో పోలింగ్ బూత్ వద్ద కాంగ్రెస్ నాయకుడిని సీఐ గల్లా పట్టుకొని ఈడ్చుకొచ్చి కొట్టారని తెలిపారు. తన పార్టీ నాయకుడిని రక్షించుకోవడానికి బూత్‌కు వెళ్లి సీఐని తిట్టాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ప్రత్యర్థి పార్టీ అభ్యర్థికి మద్దతుగా సీఐ... తమ పార్టీ నాయకుడిని అవమానించారని తెలిపారు. కావాలని లా అండ్ ఆర్డర్ దెబ్బతినేట్లు చేసిన సీఐని తిట్టడం జరిగిందని జగ్గారెడ్డి వివరించారు. ఈ విషయంపై పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయవచ్చుని.. కానీ పది మంది మధ్యలో తమ పార్టీ నాయకుడికి సీఐ చేసిన అవమానం పోగొట్టడానికి బూత్ దగ్గరకు వెళ్లాల్సి వచ్చిందని జగ్గారెడ్డి తెలిపారు. ఎన్నికల నిబంధనలను సీఐ లేదా తాను ఉల్లంఘించినా.. అధికారులు తగిన చర్యలు తీసుకుంటారని చెప్పారు. అందరూ దానిని స్వాగతించాలని అన్నారు. న్యాయస్థానంలో ఎవరి తప్పు, ఎవరి ఒప్పు తేలుతుందని పేర్కొన్నారు. ఈ సంఘటనను నిన్న సాయంత్రం 5 గంటలకే వదిలేశానని చెప్పారు. సంగారెడ్డిలో జరిగిన సంఘటనను కేటీఆర్, హరీశ్ రావు, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో తిప్పారని మండిపడ్డారు. అధికారులపై జగ్గారెడ్డి దాడి చేస్తున్నారంటూ పదేపదే ప్రచారం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. 'గతంలో కేటీఆర్ ఒక పోలీసు అధికారిని బూతు పదజాలంతో తిట్టారు. తెలంగాణ పోలీసులను తన్ని, తిట్టి, 'ఆంధ్రోళ్లకు పుట్టారా' అంటూ హరీశ్ రావు నీచంగా మాట్లాడారు' అని గుర్తు చేశారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ముందుగా కేటీఆర్, హరీశ్ రావు తిట్టిన విషయాలకు సమాధానం చెప్పి, ఆ తర్వాత తన గురించి మాట్లాడితే బాగుంటుందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హితవుపలికారు

# సింగరేణిలో కార్మిక సమ్మె ప్రభావం

## సమ్మెతో పూర్తిగా నిలిచిన పనులు

పెద్దపల్లి: దేశవ్యాప్త సమ్మెలోభాగంగా సింగరేణి రామగుండం ఏరియాలోని ఆర్జీ–3, అర్జీ–2, ఏపీఏ ప్రాంతాల్లో పర్మనెంట్, కాంట్రాక్ట్ కార్మికులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొన్నారు. కార్మికుల ఐక్య సమ్మెతో పనులు నిలిచిపోయాయి. కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ కార్మిక వర్గం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో బీఎంఎస్ మినహా అన్ని కార్మిక సంఘాలు పాల్గొన్నాయి. భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులలో కార్మికులు స్వచ్ఛందంగా విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు.గోదావరిఖని 2వ బొగ్గు గని ఎదుట జేఏసీ ఆధ్వర్యంలో నాయకులు నిరసన చేపట్టారు. నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మికుల హక్కులను హరించి వేస్తుందని నాయకులు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని లేదంటే భవిష్యత్తులో కార్మికులకు మనుగడ ఉండదన్నారు. అలాగే గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న సింగరేణి బ్లాక్ లను సింగరేణి సంస్థకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## బద్వేల్ అర్బన్ సిఐ గా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణ

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ అర్బన్ సీఐగా రామకృష్ణ గురువారం బాధ్యతలు స్వీకరించారు ఈయన అన్నమయ్య జిల్లాలో విఆర్ లో ఉంటూ బదిలీపై బద్వేల్ అర్బన్ సీఐగా వచ్చారు గతంలో బద్వేల్ అర్బన్ సీఐగా ఉన్న లింగప్ప మన్నూరు సిఐగా బదిలీ అయ్యారుబద్వేల్ అర్బన్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణ

## మహాశివరాత్రి ఆహ్వాన పత్రికలు బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు అందించిన నిర్వాకులు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ నియోజకవర్గంలోని పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ లంకమల్లేశ్వర రామలింగేశ్వర స్వామి వారి మహాశివరాత్రి వేడుకల ఆహ్వాన పత్రికను గురువారం బద్వేల్ మాజీ శాసన సభ్యురాలు కె విజయమ్మ బద్వేల్ ఇంచార్జ్ రితిష్ కుమార్ రెడ్డి కు అందజేయడం జరిగిందఆలయ కమిటీ చైర్మన్ బీరం చంద్రశేఖర్ రెడ్డి గారు, బద్వేల్ మండల క్లస్టర్ ఇన్‌ఛార్జ్ బిజివేముల రామచంద్రారెడ్డి ఆలయ కమిటీ సభ్యులు కలిసి.. మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, ఇంచార్జ్ రితేష్ రెడ్డి ని స్వయంగా కలిసి ఈ వేడుకలకు రావాల్సిందిగా ప్రేమపూర్వకంగా ఆహ్వానించారు.వచ్చే ఫిబ్రవరి 15వ తేదీ ఆదివారం నాడు జరగనున్న స్వామి వారి కళ్యాణోత్సవం ఇతర విశేష పూజా కార్యక్రమాల్లో భక్తులందరూ పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు

# కార్మిక వ్యతిరేకి నరేంద్ర మోదీ..

### నల్ల లేబర్ కోడ్స్ రద్దు చేసేవరకు ఉద్యమిస్తాం.

### ఏఐటీయసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు, సీపీఐ తాలూకా కార్యదర్శి టి. ప్రతాప్ హెచ్చరిక...



దేశం లో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక ప్రభుత్వముగా గొప్ప పేరు తెచ్చుకుందని, బ్రిటిష్ నాటి కాలం లో అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను రద్దు చేస్తూ 4 లేబర్ కోడ్స్ గా మార్చి కార్పొరేట్ శక్తులకు కార్మికుల శ్రమను తాకట్టు పెట్టాడని, మోడీ ప్రభుత్వ కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నేడు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ఆత్మకూరు లో విజయవంతమైందని ఇప్పటికైనా లేబర్ కోడ్స్ విరమించుకోకపోతే మోడీ, కూటమి ప్రభుత్వాల పతనం తప్పదని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు సిపిఐ తాలూకా కార్యదర్శి టి.ప్రతాప్, సీనియర్ నాయకులు ఇస్మాయిల్ లు హెచ్చరించారు. గురువారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఆత్మకూరు పట్టణంలో ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు బిసన్న, దూద్ పిరా అధ్యక్షతన సిపి కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి గౌడు సెంటర్ బస్టాండ్ మీదుగా తాహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు, ఆత్మకూరు సిపిఐ తాలూకా కార్యదర్శి టి. ప్రతాప్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేటికరణ దిశగా అడుగులు వేస్తూ కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలను అధికారం చేత పెట్టుకుని మారుస్తున్నాయని, అనేక త్యాగాలు బలిదానాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నేడు కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 4 లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందని ఇది కార్మిక వ్యతిరేక కోడ్స్ అని వారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కార్మికుల శ్రేయస్సు ముఖ్యమా కార్పొరేట్స్ ముఖ్యమా తేల్చుకోవాలని వారు హెచ్చరించారు. లక్షలాదిమంది పేదలు ఉపాధి పొందే మాహత్మ గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని జిరాంజిగా పేరు మార్చి చట్టాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని వారు విమర్శించారు. కార్పొరేట్లకు కార్మికుల శ్రమను ఈ ప్రభుత్వం దోచిపెడుతుందని వారు విమర్శించారు. అసంఘటితరంగ కార్మికులకు సంక్షేమ బోర్డు అందించడంలో పూర్తిగా ప్రభుత్వాలు విఫలం చెందాయాన్నారు. స్కీం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ నిర్వీర్యం చేస్తుంటే రాష్ట్రంలో కూటమి నోరు మెదపడం లేదన్నారు. అనేక ప్రభుత్వ రంగ సంస్థలు,రైల్వే, సిమెంట్, ఎల్ఐసి,ఎయిర్పోర్ట్, బ్యాంకులు, రక్షణ సంస్థలు, అన్ని కూడా కార్పొరేట్ వశం చేస్తూ దేశాన్ని కూడా తాకట్టు పెట్టాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్పొరేట్ల ఒత్తిడితోనే పాలకవర్గం లేబర్ కోడ్స్ ను అమల్లోకి తెచ్చిందని కార్మిక వర్గాన్ని మరింతగా దోచుకోవడానికి ఇప్పుడున్న కార్మిక చట్టాలు అడ్డుగా ఉన్నాయనే వారి విధానమన్నారు.కార్మిక వర్గానికి ఇప్పుడు ఉన్న హక్కులను కూడా తొలగించడం లేబర్ కోడ్స్ సారాంశమని ఇప్పటివరకు కార్మిక చట్టాల్లో ఉన్న సారాన్ని పిండి వదిలేసినవే లేబర్ కోడ్స్ అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజల డబ్బులు కోట్ల రూపాయలు లేబర్ కోడ్స్ కోసమని ప్రచారం చేస్తుందన్నారు. లేబర్ కోడ్స్ లో ఒకటంటే ఒకటైన కార్మికులకు ఉపయోగపడే అంశం లేదన్నారు. రైతు పండిచిన పంటకు మద్దతు ధర లేని పరిస్థితి ఉందన్నారు. ఒక పక్క రైతుల ఆందోళన చేస్తుంటే వారి ఉద్యమాన్ని పక్కదారి పట్టించడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేసిందని వారు గుర్తు చేశారు. నల్ల చట్టాలు రద్దు కోసం నిరంతరం పోరాటం కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి కార్యదర్శి వెంకటశివుడు,మహిళ సంఘం మూర్తుజాబీ,ఆత్మకూరు ఏఐటీయూసీ కేజీ రోడ్డు హమాలి యూనియన్ నాయకులు లల్లు, చాంద్ బాషా, అమ్మద్ హుస్సేన్,షేర్ అల్లి, మూర్తుజావలి,మున్నా, ఖాజా,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శివ నారాయణ, అన్వర్, రైతు సంఘం జిల్లా నాయకులు సురేష్,కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మేడారం మహాజాతర హుండీ లెక్కింపు పూర్తి:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం**



తెలంగాణలో మేడారం 828 హుండీలతో రూ.13.25 కోట్ల ఆదాయం విదేశీ కరెన్సీ, బంగారం, వెండి లభ్యం.

ప్రపంచ ప్రఖ్యాత మేడారం సమ్మక్క--సారలమ్మ మహాజాతర హుండీ లెక్కింపు ప్రక్రియ ముగిసింది. ఈ నెల 5వ తేదీ నుంచి హనుమకొండలోని టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించిన లెక్కింపులో మొత్తం 828 హుండీలను తెరిచి నగదు, ఆభరణాలను లెక్కించారు. వారం రోజుల పాటు సుమారు 400 మంది సిబ్బంది దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య లెక్కింపు చేపట్టారు. మొత్తం రూ.13,25,83,269 ఆదాయం లభించినట్లు అధికారులు వెల్లడించారు. హుండీల్లో నగదుతో పాటు విదేశీ కరెన్సీ, రద్దు నోట్లు, బంగారం, వెండి ఆభరణాలు కూడా లభించాయి.గత మహాజాతరలో 540 హుండీల ద్వారా రూ.13.25 కోట్ల ఆదాయం నమోదవగా, ఈసారి 828 హుండీలు ఏర్పాటు చేసినప్పటికీ దాదాపు సమాన స్థాయిలోనే ఆదాయం రావడం విశేషం. హుండీల సంఖ్య గణనీయంగా పెరిగినా ఆదాయంపెరుగుదల పరిమితంగానే ఉండటం గమనార్హమని అధికారులు పేర్కొన్నారు.భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచే మేడారం జాతరలో లక్షలాది మంది పాల్గొనగా, హుండీ ఆదాయం కూడా భారీ స్థాయిలో నమోదవడం దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడనుంది. లభించిన నగదు, ఆభరణాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంకుల్లో జమ చేయనున్నట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు.

## కార్మికుల పొట్ట కొట్టి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్న ప్రభుత్వాలు......

### దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నేపథ్యంలో దేవనకొండలో భారీ ర్యాలీ ,బహిరంగ సభ...

**ఉదయం న్యూస్: దేవనకొండ ఫిబ్రవరి 12**



కార్మిక, రైతు, కూలీల ప్రయోజనాలను పణంగా పెట్టి కార్పొరేట్ సంస్థలకు లాభాలు పెంచడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కష్టపడుతున్నాయని పేదలను కొట్టి పెద్దలకు విందు భోజనం పెడుతున్నారని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.మద్దిలేటి శెట్టి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి. వీరశేఖర్ లు పేర్కొన్నారు.గురువారం దేశవ్యాప్తంగా దుర్మార్గమైన లేబర్ కోడ్ల రద్దు, గ్రామీణ ఉపాధి హామీ పథకం కాపాడుకునేందుకు, కనీస వేతనాలు, రైతుల గిట్టుబాటు ధరలపై, కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు దేవనకొండ మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ సర్కిల్ నుండి బస్టాండ్ వరకు కార్మికులు, కూలీలు, రైతులు, స్కీమ్ వర్కర్ల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కార్మిక ,రైతుల వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.స్థానిక బస్టాండులో కార్మిక సంఘం నాయకులు నరసారావు, అశోక్ ల అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా, శ్రమశక్తిని, ప్రజా సంపదను కొద్దిమంది కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్నాయని అన్నారు. మతం పేరుతో, కులం పేరుతో, ప్రాంతీయం పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజలను మధ్యపెట్టి ప్రజా సమస్యలను పక్కదో పట్టిస్తున్నాయని ఆరోపించారు. అవకాశవాద ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలకు అందరూ సిద్ధం కావాలని పేర్కొన్నారు. లేబర్ కోడ్స్ కేంద్ర ప్రభుత్వం తీసుకొని రావడం వల్ల కార్మికుల హక్కులకు భంగం వాటిల్లుతుందని, సమ్మె చేసే హక్కు, వేతనాలు పెంచాలని, భేరసారాల హక్కు, సంఘం ఏర్పాటు చేసుకునే హక్కు, పనిగంటలు ఎనిమిది నుండి 12 గంటలకు పెంచడం పై, ఉద్యోగ భద్రత లేకుండా కార్మికులకు హక్కులు లేకుండా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉండే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు అప్పజెప్పే ప్రయత్నం ఆపాలని డిమాండ్ చేశారు.స్కీం వర్కర్లైన ఆశ, అంగన్వాడీ, గ్రామపంచాయతీ లలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలన్నారు. అసంఘటితరంగా కార్మికులైన ఆటో, హమాలీ, స్ట్రీట్ వెండర్స్, భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీల లకు సమగ్ర కార్మిక సంక్షేమ చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై ఉద్యమ తీవ్రతను తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు, వ్యవసాయ కూలీలు, కార్మిక, రైతు, యువజన , విద్యార్థి సంఘాల నాయకులు మాధవ కృష్ణ, మహబూబ్ బాషా, బజారి, కండప్ప ,రాజశేఖర్, కృష్ణ, భాస్కర్, బడే సాహెబ్, కెపి రాముడు సుధాకర్ రవీంద్ర, మహీంద్రా, నాగేంద్ర, రాజన్న, బలరాముడు, సూరి ,అనిల్, నాగరాజు , జ్యోతిలక్ష్మి, మాభూన్నీ,లక్ష్మీదేవి సరోజ మంగమ్మ, విజయలక్ష్మి, తులసి, రాధా, మీనా, వెంకటలక్ష్మి,యూసుఫ్, వీరేంద్ర, ,కృష్ణ, భాస్కర్, దుబ్బన్న, నరేష్, రాముడు, భాష తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటిష్ పార్లమెంట్‌లో తెలుగు బిడ్డ ప్రమాణ స్వీకారం

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామము నివాసి తెలుగు బిడ్డ. బ్రిటిష్ పార్లమెంట్‌లో తెలుగు బిడ్డ ప్రమాణ స్వీకారం.

బ్రిటిష్ పార్లమెంట్ ఎగువసభ హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో తెలంగాణకు చెందిన ఉదయ్ నాగరాజు జీవితకాల సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం జరిగిన వేడుకలో సంప్రదాయ ఎరుపు గౌను ధరించి, భగవద్గీతపై ప్రమాణం చేశారు. సిద్దిపేట జిల్లా శనిగరం గ్రామానికి చెందిన ఆయన 25 ఏళ్లుగా బ్రిటన్‌లో సేవలందిస్తున్నారు. లేబర్ పార్టీ తరఫున ఎన్నికల్లో పోటీ చేసిన నాగరాజును ప్రధాని కీర్ స్టార్మర్ సిఫార్సుతో కింగ్ చార్లెస్-3 లైఫ్ పీర్‌గా నియమించారు. ఇకపై ఆయనను లార్డ్ నాగరాజు ఆఫ్ బ్లూమ్స్‌బరీ గా పిలుస్తారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలంటూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ర్యాలీ కార్యక్రమం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



సిపిఎం, సిపిఐ పార్టీలు మరియు సిఐటియు, ఏఐటీయూసీ కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, ఏఐవైఎఫ్ యువజన సంఘం, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం, యుటిఎఫ్, సర్వ శిక్ష అభియాన్, కస్తూరిబా టీచర్ల విభాగం, మున్సిపల్, గ్రామ పంచాయతీ వర్కర్ల ఆధ్వర్యంలో ఆళ్లగడ్డలోని ఎమ్మార్వో కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు సుమారు 300 మంది కార్మికులు కేంద్ర ప్రభుత్వం అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలు నివసిస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగు రోడ్ల కూడలిలో కార్మిక సంఘాల నాయకులు టి. శ్రీనివాసులు, వి చంద్రకళ ఆధ్వర్యంలో జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి. రామచంద్రుడు, సిపిఐ ఆళ్లగడ్డ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పార్లమెంటులో తమకున్న సంఖ్య బలాన్ని దృష్టిలో ఉంచుకొని కార్మికులకు నష్టదాయకమైనటువంటి కార్మిక హక్కులను హరించి వేసేటటువంటి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికులకు అన్యాయం చేస్తుందని, అమెరికాతో వ్యవసాయ ఒప్పందాలు తీసుకొని భారతదేశంలోని రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు లేకుండా చేసేందుకు ఎలాంటి షరతులు లేకుండా మొక్కజొన్న, పత్తి, సోయాబీన్, పండ్లు పాలు పంటలను దిగుమతి చేసుకుంటుందని, రోజురోజుకు ఎరువుల సబ్సిడీలు తగ్గించి వేస్తుందని, మద్దతుల చట్టాన్ని అమలు చేయడం లేదన్నారు. అలాగే పేద కవులు రైతులు మరియు వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి వాటి స్థానంలో జి రాంజీ చట్టాన్ని తీసుకువచ్చి ఉన్న ఉపాధి కూలీల కడుపులు కొడుతున్నారని ఉపాధి లేకుండా వ్యవసాయ కూలీలకు మోసం చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, పంచాయతీ వర్కర్లు, స్కీమ్ వర్కర్లు, కస్తూరిబా, సర్వ శిక్ష అభియాన్ టీచర్ల వేతనాలు, పిఎఫ్ ,ఈఎస్ఐ, గ్రాటివిటీ, మొదలగు అమలు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల్ని మోసం చేస్తుందని, కేంద్రం ప్రకటించిన లేబర్ కోడ్లను అమలులో భాగంగా ఎనిమిది గంటల పని విధానం నుండి 12 గంటల పని విధానం అమలు చేస్తూ మోడీ గారికి చంద్రబాబు వత్తాసు పలుకుతున్నారు అన్నారు. మోడీ చంద్రబాబు ఇద్దరూ కలిసి దేశంలోని రైతులను కూలీలను కార్మికుల్ని దోచుకుంటూ ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతున్నారనిమరియు అమెరికాకు ఊడిగం చేస్తున్నారు. కావున దేశవ్యాప్తంగా నేడు జరుగుతున్న సమ్మెలో భాగంగా ఆళ్లగడ్డ పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించామని, రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని ప్రజలందరూ మోడీ చంద్రబాబు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

## కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ


**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీతెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ఆయన భేటీ అయ్యారు. ఫిబ్రవరి చివరి వారంలో జరిగే గాంధీ సరోవర్ ప్రాజెక్టు శంకుస్థాపనకు రావాలని ఆహ్వానించారు. ఈసా-మూసీ నదుల సంగమ స్థలంలో ఈ ప్రాజెక్టు చేపడుతున్నట్లు, 1948లో మహాత్ముని చితాభస్మాన్ని ఇక్కడే నిమజ్జనం చేశారని వివరించారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా బాపూఘాట్‌ను ప్రపంచ స్థాయి చిహ్నంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

## కూటమి ప్రభుత్వంలో విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా : పస్పిల్ మున్నా

**ఆత్మకూరు ఉదయం న్యూస్**



ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.1,200 కోట్లు విడుదల చేసిన సందర్భంగా విద్యాశాఖ మంత్రిర్యులు శ్రీ నారా లోకేష్ గారికి కృతజ్ఞతలు తెలిపి పాలభిషేకం చేసిన ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా ఈ రోజు ఆత్మకూర్ పట్టణంలోని పాత బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థులతో కలిసి, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.1,200 కోట్లు విడుదల చేసిన సందర్భంగా విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారికి ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా పస్పిల్ మున్నా మాట్లాడుతూ, పేద విద్యార్థుల కష్టాలను అర్థం చేసుకొని, వారికి అండగా నిలిచి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయడంలో గౌరవ విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారికి విద్యాపట్ల నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. యువ గళం కార్యక్రమంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్న ఆయనపై యువతకు మరియు విద్యార్థులకు విశ్వాసం మరింత పెరిగిందన్నారుఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలతో అనేక మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే నిలిపివేయాల్సిన పరిస్థితి నుంచి బయటపడ్డారని, వారి భవిష్యత్తుకు ఈ నిర్ణయం గొప్ప భరోసా కల్పించిందని తెలిపారు.

### క్రీడలతో ప్రపంచ స్థాయి గుర్తింపు.ఉన్నత చదువులతో పాటు క్రీడలపై దృష్టి సారించాలి.వనపర్తి నిజ వర్గపు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి**



గోపాల్పేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన. .వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి క్రీడలతో ప్రపంచ స్థాయి గుర్తింపును పొందవచ్చునని, మానసికోల్లాసం తో పాటు, దేహదారుఢ్యం సమకూరుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గోపాల్పేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి జవీ క్రికెట్ క్రీడా పోటీలను గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ రాష్ట్రవ్యాప్తంగా క్రీడలకు ఎంతో ప్రాధాన్యత నిస్తోందని, క్రీడాకారులు ఈ సదా వకాశాన్ని వినియోగించుకుని గొప్ప క్రీడాకారులుగా పేరు తెచ్చుకోవాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.80 కిలోమీటర్ల వేగంతో పరిగెత్తే జింకను, 60 కిలోమీటర్ల వేగంతో పరిగెత్తే పులి వేటాడి చంపుకుని తింటుందని.జింక భయంతో వెనకకు చూస్తూ పరిగెత్తుతుండడంతో పులి సులభంగా జింకను పట్టుకుంటుందని.విద్యార్థులు కూడా వారి లక్ష్యాన్ని నిర్ధారించుకొని ప్రత్యర్థులు ఎంత సమర్థులైన మీరు కూడా పులిలా లక్ష్యాన్ని చేరుకోవాలని ఎమ్మెల్యే సూచించారు

# భక్తులందరికీ ప్రశాంత మల్లన్న దర్శనం

**భక్తుల రద్దీకి తగ్గట్లు సమగ్ర సదుపాయాలు**

**ఫిబ్రవరి 13 నుండి16 తేదీల్లో టోల్‌గేట్ రుసుము మినహాయింపు**

**24 గంటల ప్రయాణ రాకపోకలకు అనుమతి**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**



**శ్రీశైలం/నంద్యాల, ఫిబ్రవరి 12 :-**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి, భక్తులు ప్రశాంతంగా స్వామి, అమ్మవార్ల దర్శనం చేసుకునేలా అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. గురువారం దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్‌తో కలిసి ఆమె పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన నాటి నుండి ఇప్పటివరకు 2,59,050 మంది భక్తులు స్వామి, అమ్మవార్ల దర్శనం చేసుకున్నారని తెలిపారు. నిన్న ఒక్కరోజే 69 వేల మంది భక్తులు దర్శనం చేసుకోగా, బుధవారం రాత్రి శివస్వాములు అధిక సంఖ్యలో దర్శనానికి హాజరయ్యారని చెప్పారు. నడకదారిన కైలాస మార్గం ద్వారా అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నారని వివరించారు. రానున్న రెండు రోజుల్లో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున అదనపు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు కల్పిస్తున్న సదుపాయాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు జారీ చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. పాతాళగంగ వద్ద పుణ్యస్నానాల కోసం వచ్చే భక్తులకు స్నాన ఘట్టాల వద్ద సమగ్ర సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 75 వేల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు వెల్లడించారు. దుస్తులు మార్చుకునే గదులు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, పారిశుధ్య చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీటి సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు వివరించారు. రవాణా సౌకర్యాల విషయమై ప్రతి ఐదు నిమిషాలకు ఒకసారి నంద్యాల – శ్రీశైలం మార్గంలో బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. మహాశివరాత్రి రోజున ఏపీఎస్‌ఆర్టీసీ తరఫున 1,800 బస్సులు, తెలంగాణ రాష్ట్రం నుండి 1,000 బస్సులు, ఇతర ప్రాంతాల నుండి మొత్తం 3,000 బస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ బస్సుల కోసం ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలు గుర్తించి, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా పోలీసు, అటవీ శాఖ, దేవస్థానం మరియు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పటిష్ట ప్రణాళిక అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి 13, 14, 15, 16 తేదీల్లో టోల్ గేట్ల వద్ద రుసుము మినహాయింపు కల్పించినట్లు ప్రకటించారు. రాత్రివేళల్లో కూడా నిరంతర రవాణా సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. జంతు సంరక్షణలో భాగంగా అటవీ ప్రాంతంలో వాహనదారులు గంటకు 30 కి.మీ. వేగ పరిమితిని పాటించాలని విజ్ఞప్తి చేశారు. రాత్రి ప్రయాణాల్లో భద్రతా దృష్ట్యా ఒకేసారి పది వాహనాలను కాన్వాయ్ రూపంలో అనుమతించే విధంగా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. నడకదారిలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్లాస్టిక్ నిషేధం నేపథ్యంలో రెండు, ఐదు లీటర్ల ప్లాస్టిక్ బాటిళ్లకు అనుమతి లేకపోవడంతో అటవీ శాఖ అనుమతి పొంది బుధవారం మధ్యాహ్నం నుండి అర్ధ లీటర్ నీటి బాటిళ్లను తీసుకురావడానికి అనుమతి కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. భక్తుల క్యూలైన్లలో తాగునీటి సదుపాయంతో పాటు చిన్నారులకు పాలు, బిస్కెట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహాశివరాత్రి రోజున సుమారు 1.50 లక్షల మంది భక్తులు విశ్రాంతి తీసుకునేలా అదనపు చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. గురువారం ఒక్కరోజే 71 వేల మంది భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా భక్తులు మరింత సౌకర్యవంతంగా, ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు, భద్రతా ఏర్పాట్లకు భక్తులు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. డిఐపిఆర్ఓ, నంద్యాల వారి ద్వారా జారీ

## కార్మికులకు పని భారం పెంచే 4 లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు పోరాటం ఆగదు.

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో కార్మికులను విస్మరించిన ఎన్డీఏ ప్రభుత్వం పతనం తప్పదు: ఏఐటీయూసీ, సిఐటియు,ఐఎఫ్టియుకదం తొక్కిన కార్మిక లోకం ఎమ్మిగనూరులో కార్మికులు భారీ ర్యాలీ. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఎమ్మిగనూరులో ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్టియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో తరలివచ్చిన కార్మికులు ప్రజా సంఘాలు, రైతు,వ్యవసాయ, కార్మిక, బ్యాంక్ ఎంప్లాయిస్, కార్మికులతో పెద్ద ఎత్తున సమ్మె కార్యక్రమం నిర్వహించడం జరిగింది. లిఈ సమ్మె కార్యక్రమానికి మూడు కార్మిక సంఘాలు నాయకులు అధ్యక్షులుగా గోవిందు,తిమ్మ గురుడు, ప్రసాద్, అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు పి రాధాకృష్ణ,ఏఐటీయూసీ తాలూకా సహాయ కార్యదర్శి జి రంగన్న,పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి. మణిమ్మ, బ్యాంకు ఉద్యోగులలి సంఘం నాయకులు మోహన్‌లి పాల్గొని మాట్లాడారుఅనంతరం ఎంపీడీవో కార్యాలయం నుండి పెద్ద ఎత్తున మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ఇస్తూ సోమప్ప సర్కిల్ మీదుగా ర్యాలీగా బయలుదేరి వైయస్సార్ సర్కిల్, పోస్ట్ ఆఫీస్, వాల్మీకి సర్కిల్, గాంధీ సర్కిల్, నుండి ఎంపీడీవో కార్యాలయం చేరుకుని ముగించడం జరిగింది. ఈ సందర్భంగా రాధాకృష్ణ,రంగన్న, మణిమ్మ ,మోహన్
మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసేంతవరకు ఉద్యమాలు ఉధృతం చేస్తామని, కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే యన్ డి ఏ కూటమికి కార్మికులు బుద్ధి చెప్తారని, కార్మికులు అనేక త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులన్నింటినీ రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ల తీసుకురావడం చాలా దుర్మార్గమని,కార్మికులు పోరాడు సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేయడానికి బిజెపి ప్రభుత్వం కుట్ర పడుతుందని వారు తెలిపారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేయడం అంటే రాజ్యాంగ స్ఫూర్తిని, సుప్రీంకోర్టు తీర్పులను, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ మార్గదర్శకాలు అన్నింటిని రద్దు చేయడమే అని ఆయన అన్నారు. నాలుగు లేబర్ కోడ్లు అమలు చేయడం కార్మికుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించడమే అని ఆయన అన్నారు. ఈ నాలుగు కోడ్లు అమల్లోకి వస్తే ఎనిమిది గంటల పని విధానం, కనీస వేతనాలు, సామాజిక భద్రత,సంఘం పెట్టుకునే హక్కు,యూనియన్ రిజిస్ట్రేషన్లు,సమ్మె హక్కులు , ఆందోళనలు చేసే హక్కు అన్ని తీవ్రమైన ప్రమాదంలో పడిపోతాయి. కార్మిక హక్కులపై నిరంకుశ దాడులకు పాల్పడుతున్న వారు తెలిపారు. ఉద్యమాలు,పోరాటాల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలను తిప్పుకొట్టాలి, ప్రభుత్వ రంగ సంస్థలను పిచ్చలవిడిగా ప్రైవేటీకరణ చేస్తూ, మిగిలి ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుంది. రోడ్లు,రైల్వేలు,వాడరేవులు, గనులు గోడౌన్లు,విచ్చలవిడిగా అమ్మేస్తున్నారు. ఎల్ఐసి లో 100% శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అవకాశం కల్పించారు. తపాల రంగంలో ప్రభుత్వ గుత్తాధిపత్యాన్ని దెబ్బతీసే విధంగా పోస్టల్ చట్టానికి సవరణలు తీసుకువచ్చారు. ఈ తపాలా రంగాన్ని, ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పనంగా అప్పజెప్పారు, కీలకమైన దేశ రక్షణ వ్యవస్థను అగ్నిపత్ పేరుతో నిర్వీర్యం చేస్తున్నారనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోఏఐటీయూసీ సిఐటియు ఐఎఫ్టియు నాయకులు రాముడు,రాజు,వీరేష్, హనుమంతు,విజేంద్ర,అనీఫ్, లక్ష్మీ నరసయ్య గోవర్ధనమ్మ, రాజీవ్,శివ,ఎల్లప్ప, తిమ్మన్న, వీరేష్, హుస్సేన్, శ్రీనివాసులు, అక్బర్, అడివన్న,దావీద్, ఇస్మాయిల్, శివలక్ష్మి, మద్దిలేటి నాయుడు, కాలప్ప, ప్రతాప్, జయన్న, తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైల దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో టెలికాం సేవలపై సమీక్ష

**భక్తులకు నిరంతర ఫోన్, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలి -- జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

**శ్రీశైలం / నంద్యాల, ఫిబ్రవరి 12 :-**



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైల క్షేత్రానికి భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో, కమ్యూనికేషన్ సేవలు అంతరాయం లేకుండా ఉండేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సెల్ ఫోన్ టవర్ సంస్థల ప్రతినిధులను సూచించారు. గురువారం శ్రీశైల దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ గారితో కలిసి బిఎస్ఎన్ఎల్ అధికారులు, వివిధ సెల్ ఫోన్ టవర్ సంస్థల ప్రతినిధులు, ఫైబర్ నెట్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే రెండు, మూడు రోజుల్లో సుమారు మూడు లక్షల మంది భక్తులు శ్రీశైలానికి రానున్న నేపథ్యంలో, ఫోన్ కాల్స్ మరియు ఇంటర్నెట్ వినియోగం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని... భక్తులకు ఎటువంటి సిగ్నల్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా రద్దీ ప్రాంతాలు, క్యూలైన్లు, దేవస్థానం పరిసరాలు, ఆర్టీసీ బస్టాండ్, పార్కింగ్ ప్రదేశాలు, నడకదారి మార్గాలలో సిగ్నల్ ఫ్రీక్వెన్సీని పెంచి అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. తాత్కాలిక మొబైల్ టవర్‌లు (మొబైల్ బూస్టర్ యూనిట్లు) ఏర్పాటు చేయడం, ప్రస్తుత టవర్ల సామర్థ్యాన్ని పెంపొందించడం, ఫైబర్ నెట్ కనెక్షన్లను సమర్థవంతంగా నిర్వహించడం వంటి అంశాలపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి కాల్ డ్రాప్స్, నెట్‌వర్క్ జామ్ సమస్యలు లేకుండా 24 గంటల మానిటరింగ్ వ్యవస్థను అమలు చేయాలని సూచించారు. భక్తుల సౌకర్యం దృష్ట్యా సేవలలో ఎలాంటి జాప్యం ఉండకూడదని, ఏ సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించే విధంగా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని టెలికాం సంస్థల ప్రతినిధులకు కలెక్టర్ స్పష్టం చేసారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ గారు మాట్లాడుతూ, అత్యవసర సేవలు, పోలీస్ కంట్రోల్ రూమ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యల సమన్వయం కోసం నిరంతర కమ్యూనికేషన్ అత్యంత కీలకమని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు కమ్యూనికేషన్ వ్యవస్థ బలోపేతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో దేవస్థానం అధికారులు, టెలికాం విభాగ సిబ్బంది, ఫైబర్ నెట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. డిఐపిఆర్ఓ, నంద్యాల వారి ద్వారా జారీ

## శివరాత్రికి ముందు ఆలయ శుద్ధి : రేంచర్ల నాగేంద్రుడు

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



సిరివెళ్ల మండల పరిధిలోని నల్లమల అడవిలో గల సర్వ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో శివరాత్రి పండుగ సందర్భంగా ఆలయాన్ని ఆలయ పరిసరాలను పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టామని టిడిపి యువ నేత రేంచర్ల నాగేంద్రుడు మరియు చిన్న పేర్కొన్నారు. శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో గురువారం రాజరాజేశ్వరి గ్రూప్ సేవాసమితి వారు ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులలో భక్తితో పాటు పరిశుభ్రత ముఖ్యమని భావించి ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్న సదుద్దేశంతోనే ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సాయి జయ చంద్రారెడ్డి, నాగేంద్ర, చిన్న, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ స్కామ్ క్షమించరాని భారీ నేరం



ఈ రోజు సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో నేరతీవ్రత స్పష్టమైంది రాజకీయ నాయకులతో పాటు అధికారుల అండతోనే స్కామ్ జరిగిందని సాక్షాత్తు సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిందిఇంత భారీ పాపానికి ఒడిగట్టిన జగన్ రెడ్డి ప్రజలకు తలదించుకుని క్షమాపణ చెప్పి రాజకీయాల నుంచి వైదొలగాలి అమరావతిలో టీడీపీ సీనియర్ నేత, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఏపీ లిక్కర్ స్కామ్ విషయంలో ఈ రోజు సుప్రీంకోర్టు చాలా స్పష్టమైన తీర్పునిచ్చిందిఅది రూ.3500 కోట్ల స్కామ్ అని.. రాజ్ కసిరెడ్డికి బెయిల్ ఇచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేసిందిరాజకీయ నాయకులతో పాటు అధికారుల అండతో ఈ భారీ స్కామ్ జరిగిందని వ్యాఖ్యానించిందిస్కామ్ వెనుక పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ ఉందని సాక్షాత్తు సుప్రీం కోర్టు న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు ఆ రోజు ముఖ్యమంత్రిగా ఉన్నది ఎవరు..జగన్మోహన్ రెడ్డి కాదా రూ.200 కోట్ల ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఆనాటి సీఎం కేజ్రీవాల్ తో పాటు డిప్యూటీ సీఎం సిసోడియా, తెలంగాణలో సీఎం కుమార్తెను, తమిళనాడులో సీఎం సోదరిని జైళ్లకు పంపారు అప్పటి ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేకమైన చట్టాలున్నాయా..ఆరోపణలు వచ్చిన రోజే తలదించుకుని ప్రజలకు క్షమాపణ చెప్పి జగన్మోహన్ రెడ్డి రాజీనామా చేసివుండాలి సిట్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయిపెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ధనుంజయరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తదితర ప్రముఖులందరూ ఈ కేసులో జైలుకి పోయి బెయిల్ పై బయటకు వచ్చారురాజ్ కసిరెడ్డి 10 నెలలుగా జైలులోనే ఉన్నారు ఈ స్కామ్ విలువ కేవలం రూ.3500 కోట్లు మాత్రమే కాదు...వేలాది ప్రాణాలు..లక్షలాదిమంది ఆరోగ్యం కూడా వేలాది కుటుంబాలు ఆర్థికంగానూ నలిగిపోయాయికల్తీ మద్యాన్ని పైశాచికంగా నిరుపేదల గొంతులో పోసి నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు అంటూ డ్రామాలాడిన నాటి సీఎం జగన్మోహన్ రెడ్డి ఇన్ని పాపాలు చేసిన వైసీపీ నాయకులు ప్రజలకు ఏమని సమాధానం చెబుతారు ఇంత భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చిన తర్వాత కూడా వైసీపీ నాయకులు ఇంకా నోరుపారేసుకోవడం దురదృష్టకరంక్షమించరాని దోపిడీ లిక్కర్ స్కామ్ లో జరిగిందిఇప్పటికే ప్రజలు గుణపాఠం చెప్పినా వైసీపీ నేతలు మార్పు రాలేదుఇంతపెద్ద పాపానికి ఒడికట్టిన జగన్మోహన్ రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పి రాజకీయాల నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేస్తున్నా...పొలిటికల్ పదవులతో పాటు ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేయాలని హితవు పలుకుతున్నా

## సులువాయి గ్రామంలోని 20 లక్షల సిసి రోడ్డు భూమి పూజ



**హోళగుంద ఉదయం న్యూస్**

మండలం పరిధిలో సులువాయి గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి గ్రామ ప్రజలు సౌకర్యం ప్రభుత్వం మంజూరు చేసిన సిసి రోడ్లు నిర్మాణ పనులుకు ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వైకుంఠ శివప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామంలో అభివృద్ధి పనులు కూటమిప్రభుత్వం ద్వారా అవుతుందన్నారు గురువారం సి సి రోడ్డు
భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు రాఘవేంద్ర చౌదరి నిర్వహించారు వైష్ణవి రంగస్వామి భీమిలింగప్ప చౌదరి లక్ష్మణ వన్నూరు సాబ్ రమేష్ఉప్పరి తిమ్మప్ప గంగాధర నాగరాజు కూటమి నాయకులందరూ పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాల సమర్పణ

**దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

**శ్రీశైలం / నంద్యాల జిల్లా, ఫిబ్రవరి 12:-**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో గురువారం సాయంత్రం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను ఘనంగా సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీశైలం క్షేత్రం దేశవ్యాప్తంగా విశిష్ట స్థానం కలిగిన శైవక్షేత్రమని, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాల సమర్పణ చేయడం ఆనందంగా ఉందన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలానికి భారీగా తరలివస్తున్న భక్తులకు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం, దేవస్థానం సమన్వయంతో చర్యలు కొనసాగిస్తున్నట్లు కలెక్టర్ మంత్రికి వివరించారు. ఆలయ ఏర్పాట్లు, భక్తులకు అందిస్తున్న సదుపాయాలపై మంత్రికి వివరాలు అందజేశారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్



రామచంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, స్థానిక శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ అధికారులు, సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

**ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**ఉదయం న్యూస్ రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి**



ఫిబ్రవరి 12: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కౌంటింగ్ అధికారులు, సిబ్బంది ర్యాండమైజెషన్ ప్రక్రియ గురువారం పూర్తి చేశారు. జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రక్రియను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పూర్తి చేశారు.
కార్యక్రమంలో డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, ఈడీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్య వ్యవస్థను బలోపేతం చేయడానికై అన్ని మండల విద్యాశాఖ అధికారులతో

**జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష నిర్వహించారు**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్య వ్యవస్థను బలోపేతం చెయ్యాలని ఈ విద్య సంవత్సరం లో వచ్చే ఫలితాల ఆధారంగానే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు చేరతారని ప్రతి మండలంలో ఒక ప్రణాళిక రూపొందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ను ఆదేశించారు.రాబోయే 10 వ తరగతి విద్యార్థుల బాగా చదివించాలని 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ప్రత్యేక తరగతులు మరియు స్టడీ హవర్ లో విద్యార్థులకు దగ్గరుండి సబ్జెక్ట్ గూర్చి అవగాహన మరియు సులభంగా ఎలా చదవాలో మెలకువలు నేర్పించాలని తెలిపారు. చదువులో వెనకబడిన విద్యార్థులపై ఎక్కువ శ్రద్ధ తీసుకుని చదివించాలని తెలిపారు.

ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం మెనూ తప్పనిసరిగా పాటించాలని విద్యార్థుల హాజరు ప్రకారం అందరికీ సరిపోయే విధంగా వండి రుచికరంగా వండి విద్యార్థులకు భోజనం పెట్టాలని ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో సైతం మెను పాటించాలని, కొలత ప్రకారం అన్నం, కూరగాయలు చెయ్యాలని ఆదేశించారు.ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ వేగం పెంచాలని ఆదాయ, కుల జారీలో ఆలస్యం అవుతున్నందున విద్యార్థుల పత్రాలు వెంటనే జారీ చెయ్యాలని తహసిల్దార్ లను ఫోన్ ద్వారా ఆదేశించారు. మీ సేవ సెంటర్ లో కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలకు అదనపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఈ డి ఎం. ఆనంద్ కి ఫోన్ ద్వారా ఆదేశించారు.

# జూటూరు హైవే రోడ్డు పక్కన నూతన పెట్రోల్ పంప్ ను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించిన నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర.శివానందరెడ్డి

**ఆత్మకూరు ఉదయం న్యూస్**

పాములపాడు:-పాములపాడు మండలంలోని, జూటూరు గ్రామ పొలిమేరలో బానకచెర్ల గ్రామానికి చెందిన రత్నమయ్య ఆహ్వానం మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ పంప్ ను నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర.శివానందరెడ్డి, మండల నాయకులతో, గ్రామ నాయకులతో కలిసి రిబ్బన్ కటింగ్ చేసి, ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డికి, టిడిపి సీనియర్ నాయకుడు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి లకు నూతన పెట్రోల్ బంక్ యాజమాన్యం మరియు మండల నాయకులు, గ్రామ నాయకులు శాలువాలు కప్పి పూలమాలలు మెడలో వేసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఉ మండల కన్వీనర్ మాండ్ర.సురేంద్రనాథ్ రెడ్డి, మండల కన్వీనర్-



జి.రవీంద్రారెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి జి.హరిప్రసాద్ యాదవ్, సీనియర్ నాయకులు తిమ్మారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ హరినాథ్ రెడ్డి, బండ్లమూరి.వెంకటేశ్వర రావు, భాస్కర్ రెడ్డి, హరిప్రసాద్, సొసైటీల చైర్మన్ లు జనార్దన్ రెడ్డి, సి.గోవిందు, లక్ష్మీకాంత్ రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు షేక్.కరీం భాషా, రుద్రవరం సురేష్, నారపరెడ్డి, జూటూరు పూసల కృష్ణ, హాఫీజ్, నాయిని మధు, నాయిని ఉపేంద్ర, నాగలక్ష్మి రెడ్డి, శివ శంకర్ స్వామి, కన్వీనర్ జి.మోహన్ రెడ్డి, క్లస్టర్ గిరిశ్వర్ రెడ్డి, రవికాంత్, మూర్తుజావలి, జాకీర్ హుసేన్, జమీల్, హెడ్ కానిస్టేబుల్ బి.వి.రమణ, మాండ్ర శివానందరెడ్డి పిఏ - మద్దిలేటి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మానవత్వం చాటుకున్న వెల్ఫేర్ అసిస్టెంట్లు

**మృతి చెందిన వెల్ఫేర్ అసిస్టెంట్ నాగరాజు కుటుంబ సభ్యులకు వెల్ఫేర్ అసిస్టెంట్ యూనియన్ తరపున 1,12,750 అందజేత.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



అనారోగ్య కారణంగా మృతి చెందిన వెల్ఫేర్ అసిస్టెంట్ నాగరాజు కు ఆర్థిక సహాయాన్ని అందజేసి వెల్ఫేర్ అసిస్టెంట్లు మానవత్వాన్ని చాటుకున్నారు.కర్నూల్ జిల్లా పెద్దకడబూరు మండలం హనుమాపురం గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కామర్తి నాగరాజు అనారోగ్య కారణం వలన ఈనెల 1వ తేదీన మరణించారు.వారి కుటుంబానికి అండగా ఉండడానికి కర్నూలు జిల్లా వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ యూనియన్ ముందుకు వచ్చి 1,12,750 రూపాయలను వారి కుటుంబ సభ్యులకు గురువారం రోజున అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ లీడర్స్ మాట్లాడుతూ జిల్లాలో ఏ ఒక్క వెల్ఫేర్ కి సమస్య వచ్చిన యూనియన్ అండగా ఉంటుందని తెలియజేసారు.ఎవరికైనా ఏదైనా సమస్య వస్తే యూనియన్ దృష్టికి తీసుకొని రావాలని దాన్ని సానుకూలంగా పరిష్కరిస్తామని వారు తెలియజేశారు.నాగరాజు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేయాలని పిలుపునిచ్చిన వెంటనే కర్నూలు జిల్లాలోని వెల్ఫేర్ అసిస్టెంట్స్ అందరూ మరియు ఇతర సిబ్బంది కూడా ముందుకు వచ్చి నేరుగా నాగరాజు అకౌంట్ కు నగదును కొంతమంది వెల్ఫేర్ అసిస్టెంట్లు ట్రాన్స్ఫర్ చేశారని, యూనియన్ ద్వారా సేకరించిన నగదును వారి కుటుంబ సభ్యులకు ఇంటికి వెళ్లి వారు అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు వెల్ఫేర్ అసిస్టెంట్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ అసోసియేషన్ అధ్యక్షులు పులి శేఖర్,వైస్ ప్రెసిడెంట్ హనుమేష్,సెక్రటరీ నీలకంఠేశ్వర్ సింగ్, ట్రెజరర్ వెంకటేష్,గౌరవ సలహాదారుడు పరమేష్,వెల్ఫేర్ అసిస్టెంట్స్ రవి,వీరేష్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత:

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు నగర పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. కౌంటింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తును మోహరించినట్లు ఆయన పేర్కొన్నారు.

?ప్రధాన భద్రతా చర్యలు మరియు నిబంధనలు:

?మూడంచెల భద్రత: కౌంటింగ్ కేంద్రం చుట్టూ మూడు స్థాయిల్లో భద్రతను ఏర్పాటు చేశాం. కేంద్రానికి 100 మీటర్ల దూరం నుండే భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసి, అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని నిషిద్ధం చేశామని సీపీ తెలిపారు.ప్రవేశ మార్గాల కేటాయింపు:

?మొదటి గేట్: కేవలం పోలీసు అధికారులు, మున్సిపల్ అధికారులు మరియు విధుల్లో ఉన్న సిబ్బందికి మాత్రమే అనుమతి.?రెండవ గేట్: అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు మరియు మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ప్రవేశం కల్పించడమైనది. వీరందరూ తప్పనిసరిగా గుర్తింపు కార్డులు కలిగి ఉండాలి.?ట్రాఫిక్ దారి మళ్లింపు: ఓట్ల లెక్కింపు కేంద్రాల వైపు వచ్చే వాహనాల వల్ల ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తుగా దారి మళ్లింపు చర్యలు చేపట్టాం. జగిత్యాల-కరీంనగర్ మార్గంలో ప్రయాణించే వారు పోలీసుల సూచనలు పాటించాలన్నారు.?పార్కింగ్ సౌకర్యం: కౌంటింగ్ కేంద్రానికి వచ్చే వాహనాల కోసం నిర్ణీత దూరంలో ప్రత్యేక పార్కింగ్ స్థలాలను కేటాయించడమైనది. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.?నిరంతర నిఘా: కౌంటింగ్ కేంద్రం బయట ఎటువంటి గుంపులు ఏర్పడకుండా పుషింగ్ పార్టీలను రంగంలోకి దించామని, నగరవ్యాప్తంగా నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నామని సీపీ తెలిపారు.

?సిపి గౌష్ ఆలం విజ్ఞప్తి:ప్రజాస్వామ్యయుతంగా జరుగుతున్న ఈ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ సహకరించాలి. కౌంటింగ్ కేంద్రాల వద్ద సంబరాలు లేదా నిరసనల పేరిట శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు. ఎటువంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతిలేదని, అవి పూర్తిగా నిషేధమని పోలీసు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సీపీ స్పష్టంగా తేల్చిచెప్పారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలపై స్పష్టమైన ప్రతిబింబం సమ్మె.

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్.**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




బద్వేలు పాత మున్సిపాలిటీ ఆఫీసు నుండి ఆర్టీవో కార్యాలయం వరకు గురువారం ఆల్ ఇండియా కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో 44 కార్మిక చట్టాల రద్దును నిరసిస్తూ ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మె లో భాగంగా వివిధ కార్మిక సంఘాల, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... ఈరోజు కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మె జయప్రదంగా జరుగుతోందని, కనీస వేతనం 26000 కోసం, 8 గంటల పని 10 గంటలకు పంచరాన్ని వ్యతిరేకిస్త . స్పీడ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్, పి-ఫోర్ మోసపూరితమైనవే అని విమర్శించారు. హైర్ అండ్ ఫైర్ పేరిట ఉన్న ఉద్యోగాలను తొలగిస్తున్నారని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి కే.శ్రీనివాసులు, మైదుకూరు డివిజన్ కార్యదర్శి జూ సి కొండయ్య ఆవాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.చాంద్ బాషా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఈ.వెంకటరమణ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.చిన్ని, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె నాగేంద్రబాబు, అంగన్వాడి యూనియన్ నాయకురాలు సుభాషిని, హుస్సేన్ మ్మ శోభా కళావతి జయప్రద 90మంది పాల్గొన్నారు. చేతి వృత్తిదారుల సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు నాగార్జున ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు క్షౌర వాయిద్య కళాకారుల సంఘం నాయకులు సుబ్బరాయుడు వడ్డెర సంఘం నాయకులు కంపా సుబ్బరాయుడు ఇద్వా సంఘం నాయకురాలు మోక్షమ్మ బాలమ్మ మస్తాన్ బి కైరున్ బి ఆటో యూనియన్ నాయకులు ఓబులేసు నరసింహులు, విభిన్న ప్రతిభావంతుల సంఘం నాయకులు వెంకటపతి వెంకటేశ్వర్లు మూరప్రసాద్ మున్సిపల్ యూనియన్ నాయకులు కే.శివకుమార్ హరి శ్యామ్ సత్తిరాజు విద్యుత్ నాయకులు పాల్గొన్నారు

# పేదలకు అండగా ఉంటాం టిడిపి సీనియర్ నాయకులు జీవీ సుబ్బారెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




బద్వేలు పట్టణ పరిధిలోని కుమ్మరి కొట్టాల దగ్గర చెన్నంపల్లి సర్వేనెంబర్ 958 /2 లో అర్హులైన పేదలకు న్యాయం చేస్తామని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జి వి సుబ్బారెడ్డి తెలిపారు గురువారం స్థానికులతో కలిసి స్థలాన్ని పరిశీలించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అర్హులైన పేదలకు ఆపరేషన్ పట్టాల కింద ఇచ్చినటువంటి వారికి పరిశీలించి అధిష్టానం తొ చర్చించి న్యాయం చేస్తామని తెలిపారు పేదలు ఎవరు కి తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నంతవరకు అన్యాయం జరగదని పేదల పక్షాన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు అర్హులైన వారు తమపట్టాలను తీసుకొని వస్తే అధికారుల దగ్గరికి వెళ్లి నిజాయితీగా అర్హత కలిగిన వాళ్ళకి పట్టాలందే విధంగా తెలుగుదేశం పార్టీ బద్వేల్ ఇంచార్జ్ రితేష్ రెడ్డి ఆదేశాల మేరకు కృషి చేస్తామని తెలిపారు ఈ విషయంలో అర్హులు ఎవరు ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని వాస్తవంగా అర్హతలు కలిగిన వారికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు

# పిడుగురాళ్లలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె విజయవంతం

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 12 :**



దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె లో భాగంగా వామపక్ష పార్టీల అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో గురువారం పిడుగురాళ్ల పట్టణంలో ఎర్ర జెండాలతో ప్రదర్శన జరిగింది.స్వాతంత్ర్యానికి ముందే బ్రిటీష వారితో కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను బీజేపీ ప్రభుత్వం రద్దు చేసి, వాటి స్థానం లో నాలుగు లేబర్ కోడ్ లుగా చట్టాన్ని సవరించి కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయంటూ ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐ యఫ్ టీ యూ యూనియన్ లు నాయకులు, కార్మికులు అంగన్వాడీ లు పెద్ద సంఖ్యలో ప్రదర్శన లో పాల్గొని నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ గురజాల నియోజక వర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, పిడుగురాళ్ల మండల కార్యదర్శి అక్కినపల్లి బాలయ్య, సిపిఎం పార్టీ నాయకులు తెలకపల్లి శ్రీనివాసరావు, సీఐటీయూ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, రైతుకూలీ సంఘం నాయకులు నీలాద్రి రాంబాబు, ఐ యఫ్ టీ యూ నాయకులు చెన్నయ్య, మరియు ఏఐటీయూసీ తాపీ వర్కర్స్, ఎలక్ట్రికల్ వర్కర్స్, ఆదర్శ నగర్ కార్యదర్శి ఏలె. వెంకట రమణ, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు ఆలకుంట శ్రీనివాసరావు, పణిదం కోటేశ్వరావు, నాగభూషణం, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# నంది హిల్స్ లో ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ పలు సమస్యలు గుర్తింపు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు.వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గురువారం వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ 30 వ వార్డులో మార్నింగ్ వాక్ చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలనీవాసులతో కలిసి నడక సాగించారు నంది హిల్స్ పార్కులో నిర్మిస్తున్న సామూహిక భవన నిర్మాణ పనులను పరిశీలించారు .టిఎంఆర్ స్విమ్మింగ్ పూల్ ప్రాంతంలోని రోడ్ల వెంట నడక సాగించిన ఎమ్మెల్యే ఆ ప్రాంతంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని చెప్పారు.కరెంటు స్తంభాలు, వీధిలైట్ల ఏర్పాటు, మురికి కాలువలను నిర్మాణం లాంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి కాలనీని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.వనపర్తి లో రాజకీయాలకి అతీతంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, పట్టణాభివృద్ధిలో రాజకీయాలు ఒక చిన్న భాగమే తప్ప అభివృద్ధికి ఆటంకాలు కాకూడదన్న సంకల్పంతో ముందుకెళుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో కాలనీవాసులు స్థానిక పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సాగిన బండే గురువు స్వామి రథోత్సవం

**వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు**

**నందవరం (ఉదయం న్యూస్ )**



మండల పూల చింత గ్రామంలో కన్నుల పండగ సాగిన సద్గురు బండే గురు స్వాముల రథోత్సవ వేడుకలు పూలచింత గ్రామం లో వెలసిన సద్గురు బండే గురువు స్వామి ఆరవ పీఠాధిపతులు బండే గురువు స్వామి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి.స్వామి వారికి ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు కుంకుమార్చన,ఆకు పూజ,రుద్రాభిషేకం వంటి పూజలు నిర్వహించారు.అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నందికోలు,మేళతాలతో మధ్య స్వామి వారికి రథోత్సవం వైభవం గా నిర్వహించారు.రాత్రి 10 గంటలకు అఖండ భజన కార్యక్రమం నిర్వహించారు.ఈ జాతర మహోత్సవం కు ఆంధ్ర కర్ణాటక,తెలంగాణ వంటి ప్రాంతాల నుండి భక్తులు,ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.జాతర మహోత్సవం లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై తిమ్మారెడ్డి భద్రత ఏర్పాట్లు చేశారు.

# పల్నాడులో ఇంటర్ పరీక్షలకు 49 పరీక్ష కేంద్రాలు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి లీలావతి వెల్లడి

**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 12 :**



పల్నాడు జిల్లాలో ఇంటర్ పరీక్షల నిర్వహణకు 49 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి లీలావతి తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని కేంద్రాల్లో విస్తృత ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. మొత్తం 814 మంది ఇన్విజిలేటర్లను నియమించి పర్యవేక్షణ కట్టుదిట్టం చేసినట్లు వెల్లడించారు. విద్యార్థులు పరీక్షలు రాయడానికి అవసరమైన సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు: కరీంనగర్ నగరంలో ట్రాఫిక్ దారి మళ్లింపు

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపును పురస్కరించుకుని, లెక్కింపు కేంద్రాల వద్ద రద్దీని నివారించేందుకు మరియు సామాన్య ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు నగరంలో ట్రాఫిక్ దారి మళ్లింపు చర్యలు చేపట్టినట్లు టౌన్ ఏసీపీ వెంకటస్వామి తెలిపారు. ఈ ఆంక్షలు ఓట్ల లెక్కింపు ముగిసే వరకు అమలులో ఉంటాయని ఆయన పేర్కొన్నారు.దారి మళ్లింపు వివరాలు ఇలా ఉన్నాయి.జగిత్యాల నుండి కరీంనగర్ వైపు వచ్చే వాహనాలు: జగిత్యాల నుండి కరీంనగర్ వైపు వచ్చే అన్ని రకాల వాహనాలను రేకుర్తి చౌరస్తా వద్ద మళ్లిస్తారు. ఈ వాహనాలు శాతవాహన యూనివర్సిటీ, కొత్తపల్లి పోలీస్ స్టేషన్ రోడ్ మీదుగా చింతకుంట ద్వారా నగరంలోకి చేరుకోవాల్సి ఉంటుంది.కరీంనగర్ నుండి జగిత్యాల వైపు వెళ్లే వాహనాలు: నగరం నుండి జగిత్యాల వైపు వెళ్లే వాహనాలుతెలంగాణ చౌక్, రామ్ నగర్, పద్మనగర్, చింతకుంట మీదుగా కొత్తపల్లి పోలీస్ స్టేషన్ రోడ్, అక్కడి నుండి శాతవాహన యూనివర్సిటీ, రేకుర్తి చౌరస్తా మీదుగా జగిత్యాల వైపు వెళ్లాలని సూచించారు.

ఉదయం



## లింగాల గ్రామంలో పాదయాత్ర చేస్తున్న శివ స్వాముల భిక్ష కార్యక్రమంలో పాల్గొని, పండ్లు పంపిణీ చేసిన సమాజ సేవకుడు నవీన్ కుమార్ గౌడ్

**ఆత్మకూరు ఉదయం న్యూస్**









పాములపాడు:- పాములపాడు మండలంలోని, లింగాల గ్రామంలో శివ స్వాములు జ్యోతిర్ముడి కట్టుకొని, శివాలయం దగ్గర భిక్ష ఏర్పాటు చేసి వచ్చిన భక్తాదులకు భిక్ష భోజనం వడ్డించారు.
ఈ సందర్భముగా సోషల్ వర్కర్ నవీన్ కుమార్ గౌడ్ కూడా శివ స్వాములకు వచ్చిన భక్తాదులకు అరటి పండ్లు పంచడం జరిగిందన్నారు. ఈ శివ స్వాముల పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఎంతో సంతోషంగా ఉందని నవీన్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాల శివ స్వాములు, వారి బంధువులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇచ్చిన మాటను నెరవేర్చిన నారా లోకేష్

**శ్రీవారి లడ్డులో వినియోగించిన నెయ్యి ముమ్మాటికి కల్తీనే.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన మాటను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నెరవేర్చారని టిడిపి మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు తిరుపాల్ నాయుడు,వెంకట్రాముడు చౌదరి,బీసీ సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ లు తెలియజేశారు. గురువారం రోజున విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో విద్యార్థులకు సంబంధించి నిలిచిపోయిన ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేసి కుటుంబ ప్రభుత్వం విద్యార్థులకు అండగా నిలిచిందని వారు తెలియజేశారు.ఫీజు రియంబర్స్మెంట్ పై 1200 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కొరకు విడుదల చేసిందని వారు తెలియజేశారు.2024--25 విద్యా సంవత్సరానికి గాను 1198 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు వారు తెలియజేశారు.అదేవిధంగా రాష్టం నందు బీసీ సంక్షేమ శాఖకు, మైనారిటీ సంక్షేమ శాఖల సంక్షేమం కొరకు కూడా రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేసిందని వారు తెలియజేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 నెలలలోనే 2,986 కోట్ల రూపాయలను విడుదల చేసి విద్యార్థులకు అండగా నిలిచిందని వారు తెలియజేశారు.శ్రీవారి లడ్డు తయారీలో వినియోగించింది ముమ్మాటికి కల్తీ నెయ్యి అని వారు తెలియజేశారు.ఆధారాలతో సహా కూటమి ప్రభుత్వం వివరించినా వైసిపి తీరు మారలేదని వారు విమర్శించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసిన ప్రతి ఒక్కరిపై కలియుగ దైవం వెంకటేశ్వరుడు ప్రతీకారం తీర్చుకుంటారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జొన్నగిరి హోటల్ మల్లి,తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ముస్తాబు అవుతున్న దేవాలయలు

**హోళగుంద ఉదయం న్యూస్**



మండలం పరిధిలో దేవాలయాలు మహాశివరాత్రి సందర్భంగా దేవా యాలు గోపురం నీళ్లతో కడిగించి సున్నమురంగు వేసి చుట్టూ పరిశుభ్రత దేవదాని శుభ్రత గురువారం నిర్వహించి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు మండల మొత్తం దేవాలయాలు శుభ్రత దేవరానికి విద్యుత్ దీపాలతో అలంకరణ శివరాత్రి కి ప్రత్యేక పూజలు నిర్వహించబడును అన్నారు ఆలయ ధర్మకర్త రాజా పంపన గౌడ తెలిపారు

## అందరికీ అందుబాటులోకి క్యాన్సర్ పరీక్షలు..డాక్టర్ మహేష్


**మద్దికేర:ఉదయం**



కర్నూలు జిల్లా ఎన్సిడి మరియు రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం నోడల్ అధికారి డాక్టర్ మహేశ్వర ప్రసాద్ మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం మండలంలో జరుగుతున్న ఎన్సిడి సర్వే మరియు స్కూల్ హెల్త్ సర్వే పై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.హెల్త్ ప్రొవైడర్లు,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు టీమ్ లుగా ఏర్పడి ఇంటి వద్దనే 18 సంవత్సరములు దాటిన ప్రతి పౌరులకి ఉచితంగా క్యాన్సర్ పై స్క్రీనింగ్ నిర్వహించాలని,అందరికీ క్యాన్సర్ పరీక్షలు చేయాలని,క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తోనే సాధ్యమని, ముందస్తు పరీక్ష ద్వారా క్యాన్సర్ నుంచి రక్షణ పొందవచ్చని అవగాహన కలిగించాలని మరియు రొమ్ము క్యాన్సర్,నోటి క్యాన్సర్,గర్భాశయ ద్వారా క్యాన్సర్ లపై స్క్రీనింగ్ త్వరగా పూర్తిచేయాలని,పాఠశాలల్లో జరిపే 4డి స్క్రీనింగ్లు పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం నోడల్ అధికారి డాక్టర్ మహేష్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు నిర్వహించాలని,ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో సేవలు మెరుగుపరచాలని,ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ సంఖ్య పెంచాలని అధిక ప్రమాద సంకేతాలను గర్భవతులపై ప్రత్యేక దృష్టి పెంచాలని రక్తహీనత గురికాకుండా గర్భవతులు, బాలింతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శ్రీ లక్ష్మి,డాక్టర్ రాగిణి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అక్బర్ బాషా, ఆరోగ్య పర్యవేక్షకులు సూర్య నారాయణ,ల్యాబ్ టెక్నీషియన్ విజయ్,ఫార్మసిస్ట్ జ్యోతిబాయ్,స్టాఫ్ నర్స్ సుభద్ర,హెల్త్ ప్రొవైడర్లు,ఆరోగ్య కార్యకర్తలు,వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్ సమాజ ఓబీసీ గొంతుకను శాసన సభలో వినిపించిన ఎంఎల్ఏ శ్రీ బి వి జయ నాగేశ్వర రెడ్డి గారికి ధన్యవాదాలు!

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో గురువారం పట్టణంలోని ఎన్జీఓస్ ఆఫీసులో తాలుకా "వీరశైవ లింగాయత్ సంక్షేమ సేవా సమితి" అధ్యక్షులు బి సి నాగరాజు పత్రికా ముఖంగా మాట్లాడుతూ ఈ రోజు మన ఎమ్మిగనూరు శాసనసభ్యులు శ్రీ బి వి జయ నాగేశ్వర రెడ్డి గారు శాసన సభ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం మా వీరశైవులను "ఓబీసీ" జాబితా లో చేర్చే అంశాంతో పాటు మా వీరశైవ సమాజ సామాజిక సంక్షేమాభివృద్ధి సాధికారత గూర్చి చర్చించినందుకు చాలా ఆనందంగా ఉందని ఆయనకు మా వీరశైవ సమాజం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియబరచుకుంటున్నాం అని తెలిపారు. ముఖ్యంగా గత 2009న ఈ రాష్ట్ర ప్రభుత్వం మమ్మలను బిసిడి జాబితా లో పేర్కొన్నారని కానీ కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఓబీసీ లో చేర్చలేదని అలాగే మిగతా సామాజిక వర్గాలకంటే మా వీరశైవ సామాజిక సమాజ వర్గం చాలా వెనుకబడి విషయం యావత్ జగత్ విఖ్యాతం అని పేర్కొన్నారు. కావున ఇప్పటికైనా ఈ కూటమి ప్రభుత్వం మా వీరశైవ లింగాయత్ సమాజ డిమాండ్లను పరిష్కరించాలని పేర్కొన్నారు.

# కడప - బెంగళూరు రైల్వే లైన్ పనులు చేపట్టాలి

**రాయచోటి, ఫిబ్రవరి 12: (ఉదయం ప్రతినిధి)**



నిలిచిపోయిన కడప బెంగళూరు రైల్వే లైన్ కు నిధులు కేటాయించి త్వరితగతిన పనులను చేపట్టాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి కి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. గురువారం మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఎంపీ పురందేశ్వరి ఉమ్మడి కడప జిల్లా బిజెపి అధ్యక్షుడు సాయి లోకేష్ తో కలిసి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవును ఢిల్లీలో కలసి రైల్వే లైన్ పై పూర్తి వివరాలతో కూడిన నివేదికను అందజేశారు. అర్ధాంతరంగా ఆగిపోయిన ఈ రైల్వే పనులకు సంపూర్ణ స్థాయిలో నిధులు కేటాయించాలని కోరారు .అంతేకాకుండా నిలిచిపోయిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఉమ్మడి కడప, చిత్తూరు జిల్లాల అభివృద్ధికి ఈ రైల్వే లైన్ ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు. అలాగే రాయలసీమ ప్రాంత అభివృద్ధికి కీలకమైన ఈ రైల్వే లైన్ పనులను చేపట్టాల్సిన అవసరం ఎంతయిందో ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈరైల్ వే లైన్ ఏర్పాటు పై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించారని రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.రాయలసీమ ప్రాంత అభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడు సారధ్యంలోనే సాధ్యం అవుతుందని వివరించారు.బెంగళూరు నుంచి కడప వరకు కొత్త రైల్వే మార్గం ఏర్పాటు చేయాలంటూ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సమావేశమై కోరారు.ఈ భేటీలో ఎంపీ పురందేశ్వరి అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షుడు సాయి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెంగళూరు--కడప రైల్వే మార్గం ఏర్పాటు చేస్తే రాయలసీమ ప్రాంతానికి రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడుతుందని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు.ప్రాంత ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్ష అయిన ఈ రైల్వే మార్గాన్ని త్వరితగతిన మంజూరు చేయాలని కోరగా కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. అలాగేకడప విమానాశ్రయం నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు విమానాల సేవలను పెంపొందించాలని కోరుతూ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో

రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకుసాగుతున్న క్రమంలో, కడప విమానాశ్రయం ద్వారా కడప జిల్లాకు మెరుగైన విమాన కనెక్టివిటీ కల్పిస్తే రాయలసీమ ప్రాంత అభివృద్ధికి, వ్యాపార, పర్యాటక రంగాల పురోగతికి దోహదపడుతుందని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు.కడప బెంగళూరు రైల్వే మార్గంపై రైల్వే శాఖ మంత్రి కి వినతి పత్రం అందజేస్తున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

# అరకులోయ లో దేశవ్యాప్త సమ్మె విజయవంతం

**(అరకులోయ ఉదయం న్యూస్) రిపోర్టర్. ఎస్.సన్యాసి రావు**




అరకులోయ మండల కేంద్రంలో గిరిజన మ్యూజియం ముఖద్వారం వద్ద ప్రజా సంఘాలు ధర్నా నిర్వహించారు ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పొద్దు బాల్ దేవ్. ఉమామహేశ్వరరావు ప్రారంభించి మాట్లాడుతూ... సిఐటియు ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెకు కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సామాజిక న్యాయ ఉద్యమ సంఘాలు, దేశ ఆర్థిక వ్యవస్థకు కార్మికులే పునాది అని తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి, ఎన్.డి.ఏ ప్రభుత్వం మానిటైజేషన్ ఆర్థిక విధానాన్ని ప్రజామోదం లేకుండా, ప్రజలపై రుద్దుతోందని, ఈ కారణంగా దేశంలోని ప్రజలందరి ఉమ్మడి సంపదను, దేశంలోని సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు "కారు చౌక " గా అమ్ముతున్నారని, దేశంలో కంచే చేను మేసిన చందంగా మారిందని ఆరోపించారు.. కేంద్ర కార్మిక శాఖ అమలు చేసిన 29 కార్మిక చట్టాల అమలు బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా రద్దు చేసిందని, నాలుగు కొత్త కోడ్లను తెచ్చిందని, ఇందులో కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ, అసంఘటిత వేతన జీవులకు, సంఘం పెట్టుకుంటే హక్కు తిరస్కరించిందని, సమ్మె చేసేందుకు అవకాశం లేకుండా యాజమాన్యాలకు వదిలేసిందని, ఆరోగ్య, ఉద్యోగ రక్షణ బాధ్యతలు నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తప్పుకొని, పనిగంటలు పెంచేందుకు చట్టాలు చేస్తున్నారని దీనిని తీవ్రంగా ఖండించాలన్నారు ఈ సమ్మె కారణంగా అరకులోయ లో రవాణా బ్యాంకింగ్ సేవలు ప్రభుత్వ రంగ సంస్థల్లో పనులు స్తంభించాయి ఈ కార్యక్రమం సిపిఎం నాయకుడు కిండంగి

రామారావు చిన్న బాబు భగత్ రాం మ్యూజియం కార్మికులు పద్మాపురం గార్డెన్ కార్మికులు ఉద్యోగ సంఘాలు ప్రజా సంఘాలు రైతు సంఘలు మోటార్ యూని సంఘాలు ఆశ కార్యకర్తలు జర్నలిస్ట్ సంఘ నాయకులు ఎల్బీ వెంకటేశ్వరరావు డి.గోవర్ధన్ ఎస్.సోమేస్ హరి కె.రామన్న తదితరులు పాల్గొన్నారు

# సమన్వయంతో మహా శివరాత్రి జాతర విజయవంతం చేయాలి

**పకడ్బందీగా తుది ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**ఇంచార్జి కలెక్టర్, మహా శివరాత్రి జాతర కమిటీ చైర్ పర్సన్ గరిమ అగ్రవాల్**

**వివిధ శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

**ఉదయం న్యూస్ రాజన్న సిరిసిల్ల ప్రతినిధి**



ఫిబ్రవరి 12: మహా శివరాత్రి జాతరను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించి.. విజయవంతం చేయాలని ఇంచార్జి కలెక్టర్, మహా శివరాత్రి జాతర కమిటీ చైర్ పర్సన్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. నెల 14, 15, 16 తేదీల్లో మహా శివరాత్రి జాతర సందర్భంగా అన్ని శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్, మహా శివరాత్రి జాతర కమిటీ చైర్ పర్సన్ గరిమ అగ్రవాల్ గురువారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.
భీమేశ్వర ఆలయంలో మహా శివరాత్రి జాతర సందర్భంగా భక్తులు స్వామి వారి దర్శనాన్ని సౌకర్యంగా చేసుకునేలా తుది దశ ఏర్పాట్లు ముమ్మరంగా చేయాలని ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా బస్ లు సిద్ధం చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. జడ్పీ డిప్యూటీ సీఈఓ, వేములవాడ మున్సిపల్ కమిషనర్, జిల్లా పంచాయతీ అధికారి సంయుక్తంగా ఆలయ పరిసరాలు, పార్కింగ్ స్థలాలు, క్యూ లైన్లు ఇతర చోట్ల మూడు షిఫ్టులో సిబ్బంది ఉండేలా చూడాలని ఆదేశించారు. జాతరకు ముందు నుంచి తరువాత మూడు రోజుల వరకు పారిశుధ్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆద్వర్యంలో బస్సు స్టాండ్, పార్కింగ్ స్థలాలు, ఇతర చోట్ల పూర్తి వివరాలతో హెల్ప్ డెస్క్ లు సిబ్బంది అందుబాటులో పెట్టాలని, ప్రతి చోట అన్ని వివరాలతో కూడిన సైన్ బోర్డులు పెట్టించాలని తెలిపారు. ఆలయంలోని క్యూల వద్ద, పార్కింగ్ స్థలాల వద్ద, బస్సు స్టాండ్లలో తాగు నీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. సెస్ అధికారులు భీమేశ్వర ఆలయం, బద్ది పోచమ్మ ఆలయం, ఇతర చోట్ల 24 గంటల పాటు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు కూడా చేసుకోవాలని, అధికారులు, సిబ్బంది ఉండాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖా ఆద్వర్యంలో భీమన్న ఆలయం, ప్రసాదం కౌంటర్, పార్కింగ్ స్థలాలు ఇతర చోట్ల వైద్యులు, సిబ్బంది, అంబులెన్స్ లతో సిద్దంగా ఉండాలని వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అగ్ని మాపక శాఖా అధికారులు ప్రధాన ఆలయాల్లో ఫైర్ సేఫ్టీ పరికరాలు చెక్ చేయాలని, వారి సిబ్బంది గుడి ఆవరణలో జాతర సమయంలో సిద్దంగా ఉండాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు భక్తులకు అందించే ప్రసాదం, ఇతర ఆహార పదార్థాలను పరిశీలించాలని ఆదేశించారు. క్యూ లైన్లు, వీఐపీలు, కళ్యాణ కట్ట, ఇతర చోట్ల రద్దీ నియంత్రణ, దర్శనం పూర్తి చేసేందుకు జిల్లా స్థాయి అధికారులను నియమించామని, వారు ఆయా ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. కోడెల నిర్వహణ, సంరక్షణ జిల్లా పశు సంవర్ధక శాఖ, ఆలయ అధికారులు సమన్వయంతో చూసుకోవాలని ఆదేశించారు. జాతర ఆవరణలో ప్లాస్టిక్ వస్తువులు వినియోగించకుండా చూడాలని సూచించారు. వృద్ధులు,దివ్యాంగులకు సహాయం కోసం వీల్ చైర్లు వాలంటీరను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతర విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బందికి కావాల్సిన గదులు, ఆహారం, ఇతర సదుపాయాలు వేములవాడ ఆర్డీఓ, ఆలయ అధికారులు చూసుకోవాలని సూచించారు. అన్ని శాఖల జిల్లా అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎక్కడా దర్శనం, వసతులలో ఇబ్బందులు రాకుండా చూడాలని స్పష్టం చేసారు. మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలని, వీఐపీ, వీవీఐపీల దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.టెలీ కాన్ఫరెన్స్ లో ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఆలయ ఈఓ రమాదేవి తదితరులు ఉన్నారు.

## ఎల్లార్తి దర్గలో ప్రత్యేక ఫాతెహాల్.

**హోళగుంద, న్యూస్:**



మండల పరిధిలో గురువారం సందర్భంగా రాష్ట్రానికి ప్రసిద్ధి గాంచిన శ్రీ శ్రీ హాజరత్ శేక్షవలి,షాషావలి తాత దర్గాలో భక్తులు ప్రత్యేక ఫాతెహాల్ నిర్వహించారు.అలాగే భక్తులు మన రాష్ట్రం నుంచి కాక కర్ణాటక, తెలంగాణ నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి తాతకు ప్రత్యేక ఫాతెహాల్ నిర్వహించి అనంతరం పార్థనలు చేసి తమ మొక్కు బడులు తీర్చుకున్నారు.మరియు దర్గాకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు దర్గా నిరాకలు షాపిర్ చేశారు.

## లేబర్ కోడ్లు అమలును ప్రతిఘటిస్తాం

**హోళగుంద ఉదయం న్యూస్**



మండల కేంద్రంలో గురువారందేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా స్థానిక వాల్మీకి సర్కిల్ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ చేయడం జరిగింది. ఈ సమ్మెకు సీఐటీయూ నాగరాజు అధ్యక్షత వహించారు. సమ్మెలో రైతు సంఘం నాయకులు వెంకటేష్ నాయకులు సవరప్ప మునిస్వామి. ఈరన్న ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వెంకటేష్ సీపీఐ నాయకులు రంగన్న వీఆర్ఏ సంఘంజిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య ఆశ వర్కర్ సలోమీ అంగన్వాడీ టీచర్ పర్మిల మాట్లాడుతూ,, దేశంలో ఉద్యోగులు కార్మి కుల పట్ల చాలా వివక్షత కొనసాగుతున్నదని అన్నారు. కార్మికులకు దాదాపు 12 సంవత్సరాలుగా కనీస వేతన చట్టాన్ని సవరించలేదని , ప్రభుత్వం మారుస్తున్నదని అన్నారు , కార్మికులకు కనీస వేతనాలు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా, మొండి చేయి చూపిందని విమర్శించారు బ్రిటిష్ కాలం నుంచి కొనసాగిన కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు

# దూరం తగ్గి దగ్గరైపోతారు..





భార్యభర్తల మధ్య అవగాహన, సాన్నిహిత్యం అనేది చాలా మంచిది. సాన్నిహిత్యం అంటే కేవలం శారీరకంగానే కాదు చాలా విషయంలో కూడా ఉంటుంది. అవేంటో తెలుసుకోండి. కపుల్స్ మధ్య శారీరక సాన్నిహిత్యం మాత్రమే ఉంటుందనుకుంటే పొరబాటే. ఇతర కారణాలు కూడా వారిని ఒక్కటిగా చేస్తాయి. వారి మనసులని కలుపుతాయి. అవేంటో.. పూర్తి వివరాలు తెలుసుకోండి. విజ్ఞాన సంబంధమైనవి.. ఇటీవలి కాలంలో యూత్‌లో మేధో సాన్నిహిత్యం పెరుగుతుందని చెప్పొచ్చు. ఈ విధంగా తెలివితేటలతో వ్యవహరించినప్పుడు అవి వేటికి సంబంధించినా ఇద్దరు ఒకరితో మరొకరు డిస్కస్ చేయడంతో వారి మధ్య ఓ అవగాహన కుదిరి దగ్గరవుతారు. నేర్చుకోవడం.. ఆడవారు, మగవారు ఇద్దరూ కూడా కొత్త విషయాలను నేర్చుకోవడానికి ఆసక్తి చూపిస్తారు. ఇది ఇద్దరినీ దగ్గర చేయడంలో హెల్ప్ చేస్తుంది. ఇద్దరికీ కొత్త ప్లేసెస్‌కి వెళ్లడం, కొన్ని డేర్ స్టెప్స్ చేయడానికి కార్యకలాపాలు ఇంట్రెస్ట్ చూపిస్తారు. ఆ ప్రయత్నంలో వారు చాలా క్లోజ్ అవుతారు. ఎంజాయ్ చేయడం.. రిలేషన్ షిప్ విషయంలో వినోదం, సాహసాలు చేయడంలో కూడా దంపతులు ఇంట్రెస్ట్ చూపిస్తారు. ఇలాంటి పనులు చేయడం వల్ల కూడా వారి మధ్య అనుబంధం పెరుగుతుంది. కాబట్టి, ఇద్దరు కలిసి హ్యాపీ టైమ్ ఎంజాయ్ చేయొచ్చు. క్రియేటివిటీ.. క్రియేటివిటీ కూడా మనసులని, మనుషులని దగ్గర చేయడంలో హెల్ప్ చేస్తుంది. అందుకే భార్యాభర్తలు ఇద్దరు కలిసి ఈ పనులు చేయొచ్చు. ఇద్దరు కలిసి పెయింట్స్ వేయడం, బొమ్మలు గీయడం, మ్యూజిక్ ఇలా ఏదైనా ఇష్టమైన హాబీతో ఇద్దరు ఏకమవుతారు. సో.. దగ్గరవ్వాలని భావించే కపుల్స్ వీటిన్నింటిని ఫాలో అయి మీ రిలేషన్‌ని మరింత స్ట్రాంగ్ చేయొచ్చు.

---

# మీ ఆయుష్షును పెంచే.. హిమాలయ ఔషధాలు

హిమాలయాలు.. భూతల స్వర్గం. వెండికొండల్లా కన్పించే హిమాలయాల్ని ఎంతసేపు చూసినా తనివి తీరదు ప్రకృతి ప్రేమికులకు. ఆ కొండల నడుమ కొలువైన మంచులింగాన్ని కళ్లారా చూడాలనో, మానస సరోవరాన్ని సందర్శించాలనో కలలు కంటుంటారు కోట్లమంది. హిమాలయాలు.. ప్రకృతి ధామమే కాదు.. ఔషధ మూలికల ఆలవాలం. శతాబ్దాలుగా, స్థానిక కమ్యూనిటీలు ఈ మూలికలపై ఆధారపడి ఉన్నాయి. ఈ మూలికలు.. అనారోగ్యల చికిత్సకు ఉపయోగపడటమే కాదు.. మన ఆయుష్షును పెంచే శక్తి ఈ మూలికలకు ఉంది. మన ఆరోగ్యాన్ని రక్షించి, దీర్ఘాయువును ప్రసాధించే మూలికలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

అశ్వగంధ.. భారతీయ జిన్‌సెంగ్‌గా పిలిచే అశ్వగంధను వేల సంవత్సరాల నుంచీ ఆయుర్వేదంలో వాడుతున్నారు. హార్మోన్ల అసమతౌల్యంతో తలెత్తే మధుమేహ సమస్యల్నీ ఇది నిరోధిస్తుంది. కాబట్టి పీసీఓడీ, ఇతరత్రా నెలసరి సమస్యలతో బాధపడేవాళ్లకి ఇది ఎంతో మేలు చేస్తుంది. అశ్వగంధ వల్ల ఆందోళన, ఒత్తిడి వంటివి తగ్గుతాయనీ తద్వారా ఫుడ్ క్రేవింగ్ కూడా తగ్గడంతో బరువు అదుపులో ఉంటుందనీ తాజా పరిశోధనలూ చెబుతున్నాయి. నిద్రలేమినీ కీళ్లనొప్పుల్నీ తగ్గించే గుణం కూడా దీనికి ఉంది. శతావరిని ఆస్పరాగస్ అనీ అంటారు. దీనిలో ఎ, సి, కె, బి6 విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. క్రోమియం అనే ఖనిజం రక్తంలో చక్కెర స్థాయులు పెరగకుండా అడ్డుకుంటుంది. రుటిన్ అనే పదార్థం పేగులకు మంచి చేస్తుంది. అండాల్లో ఈస్ట్రోజెన్ ఉత్పత్తికి సాయంచేస్తుంది. పురుషుల్లో వీర్యకణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది. తల్లి పాలివ్వడంలో ముఖ్యమైన ప్రొలాక్టిన్ ఉత్పత్తిని పెంచడానికి ఇది సహాయపడుతుంది. శతావరి పొడిని తేనె, పాలతే కలిపి తీసుకోవచ్చు.



గుగ్గిలం.. గుగ్గుల్ అనేది ముకుల్ మిర్రర్ చెట్టు నుంచి వచ్చే.. జగురు పదార్థం. దీనిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటా యి. ఇది కొలెస్ట్రాల్ కరిగిం చడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. మీరు ఉదయాన్నే గోరువెచ్చని నీటితో పావు స్పూన్ గుగ్గిలం వేసుకుని తాగితే మేలు జరుగుతుంది.

శిలాజిత్.. షిలాజిత్ అనేది హిమాలయ పర్వతాలలో కనిపించే ఒక జిగట రెసిన్. దీనిలో మినరల్స్, ఫుల్విక్ యాసిడ్ ఉంటుంది. ఇది శక్తి స్థాయిలను పెంచుతుందని, రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది, దీర్ఘాయువును ప్రోత్సహిస్తుందని నమ్ముతారు. శిలాజిత్ నీటిలో వేసుకుని తాగొచ్చు.

బ్రహ్మి.. బ్రహ్మి.. అభిజ్ఞా పనితీరును మెరుగుపరుస్తుంది. మెదడు పనితీరును ప్రోత్సహిస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది. తద్వారా దీర్ఘాయువును ప్రసాదిస్తుంది. గోరువెచ్చని నీటిలో బ్రాహ్మి ఆకుల కషాయాలను తయారు చేసి ఉదయం పూట త్రాగాలి. తులసి..



తులసి ఆకుల్ని నోట్లో వేసుకొని నమలటం వల్ల జలుబు, ఫ్లూలు దరిచేరవు. ఇవి శరీరంలో చక్కెర స్థాయిల్ని తగ్గించగలవు. తులసి ఆకులు తరచు తీసుకుంటే.. హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంటుంది. తులసి ఆకులకు శరీరంలో కొవ్వు పెరగకుండా అడ్డుకునే శక్తి ఉంది. తరచూ ఈ ఆకుల్ని మజ్జిగలో కలిపి తాగుతుంటే.. బరువు తగ్గుతారు.

తిప్పతీగ.. తిప్పతీగను.. గిలోయ్ అనీ అంటారు. అంటే– వృద్ధాప్యాన్ని నిరోధించే అమృతం అని అర్థమట. ఈ మొక్క కాండంలోని ఫైటోకెమికల్స్ ఇన్‌ఫ్లమేషన్‌ను అడ్డుకుంటాయనీ తద్వారా కీళ్లవాపుల్ని నివారిస్తాయనీ అధ్యయనాలు పేర్కొన్నాయి. గోరువెచ్చని పాలల్లో పావు లేదా అరటీస్పూను తిప్పతీగ పొడి వేసుకుని తాగితే కీళ్లనొప్పులు తగ్గుతాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు శరీరంలోని మలినాలను తొలగించి మూత్రపిండాలు పాడవకుండా చేస్తాయి.









---

# చుండ్రు సమస్య దూరం అవుతుంది..!

శీతాకాలం చుండ్రు సమస్య ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా శీతాకాలంలో జుట్టు విషయంలో ఎక్కువగా వేధించే సమస్య చుండ్రు. శీతాకాలం చలిగాలుల కారణంగా.. చర్మం మాదిరిగానే కుదుళ్ల భాగం కూడా పొడిగా తయారవుతుంది. దీంతో చుండ్రు సమస్య వచ్చే అవకాశం ఉంటుంది. దీని కారణంగా జుట్టు రాలిపోవడం మాత్రమే కాదు తలలో దురద, ముఖంపై చిన్న చిన్న మొటిమలు కూడా వస్తుంటాయి. చలికాలం వేధించే.. చుండ్రు సమస్యకు చెక్ పెట్టడానికి కొన్ని హెయిర్ ప్యాక్స్ సహాయపడతాయి.



మెంతి, మందారం ప్యాక్.. చుండ్రుకి కారణమయ్యే ఫంగస్‌ని తగ్గించడానికి మెంతులు ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. మెంతులలోని బయోటిన్, విటమిన్ ఎ, బి, సిలు జుట్టుని ఆరోగ్యంగా ఉంచుతాయి. అలానే, మందారంలోని యాస్ట్రిజెంట్ లక్షణాలు జిడ్డు తత్వాన్ని, దురదను తగ్గించి చుండ్రు సమస్యకు చెక్ పెడతాయి. ఇందుకోసం మెంతి గింజల్ని రాత్రంతా నానబెట్టి మర్నాడు గుప్పెడు మందారాకులు చేర్చి మెత్తగా నూరుకోవాలి. ఈ మిశ్రమాన్ని మాడు నుంచి కురుల చివర్ల వరకు రాసి ఆరాక గాఢత తక్కువ ఉండే షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చుండ్ర సమస్య దూరం అవుతుంది.

పెరుగు – కలబంద.. కప్పు కలబంద గుజ్జులో రెండు చెంచాల పెరుగు, అరచెక్క నిమ్మరసం కలిపి తలకు రాయాలి. ఇలా అరగంట ఉంచి తలస్నానం చేయండి. పెరుగులో ఉండే లాక్టిక్‌యాసిడ్, ప్రోబయాటిక్స్ కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కలబందలో హీలింగ్ ప్రాపర్టీస్, యాంటీబ్యాక్టీరియల్, యాంటీమైక్రోబియల్ గుణాలు.. చుండ్రు సమస్యకు చెక్ పెడతాయి.

పెరుగు, నిమ్మరసం.. చుండ్రు సమస్యకు చెక్ పెట్టడానికి.. పెరుగు, నిమ్మరసం ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. ఇందుకోసం నాలుగు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడిలో రెండు టేబుల్‌స్పూన్ల నిమ్మరసం వేసి కలపాలి. ఆపై ఆ మిశ్రమంలో పెరుగు వేస్తూ పేస్ట్ అయ్యేంత వరకు ఉండలు లేకుండా మృదువుగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసుకొని అరగంట పాటు ఉంచుకోవాలి. ఇప్పుడు గాఢత తక్కువగా షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.

గుడ్డులోని తెల్లసొన జుట్టుకు పోషణ అందిస్తుంది. ఇది చుండ్రు సమస్యకు చెక్ పెడుతుంది. మూడు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడి, టేబుల్‌స్పూన్ ఆలివ్ నూనె, రెండు టేబుల్‌స్పూన్ల బాగా బీట్ చేసిన గుడ్డు తెల్లసొన.. ఈ మూడింటినీ ఒక బౌల్‌లో తీసుకొని కొద్దికొద్దిగా నీళ్లు కలుపుతూ మృదువైన పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసి 45 నిమిషాల పాటు ఉంచుకోవాలి. ఆపై గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే క్రమంగా చుండ్రు సమస్య దూరం అవుతుంది.



---

# బరువు తగ్గడంతో పాటు సమస్యలు దూరం..

యాలకులు.. మంది కూరలు, మసాలాల్లో వాడతారు. వీటిని వాడడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. మనం తినే ఫుడ్‌కి మంచి రుచి, వాసన వచ్చేందుకు యాలకులు వాడతాం. ముఖ్యంగా స్వీట్స్ చేసేటప్పుడు వీటిని వాడతారు. ఇవి మాత్రమే కాదు.యాలకుల టీ, గరం మసాలా తయారు చేసినప్పుడు యాలకులు వాడతారు. ఈ యాలకులని ఆహారంలో రుచి పెరగడమే కాకుండా నాణ్యత కూడా పెరుగుతుంది. దీంతో పాటు కొన్ని లాభాలు కూడా ఉన్నాయి. అవేంటో తెలుసుకోండి. నిద్ర సమస్యలు.. చాలా కారణాల వల్ల కొంతమందికి నిద్రపట్టదు. నిద్రలేక పోవడం వల్ల ఊబకాయంతో పాటు, ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయి. ఇలాంటి సమస్యల్ని దూరం చేసేందుకు యాలకులు బాగా పనిచేస్తాయి. అందుకోసం యాలకులు మరిగించిన నీటిని తాగితే నిద్రలేమి సమస్యలు దూరం చేసి ఆందోళనని, టెన్షన్‌ని తగ్గిస్తుంది.



గ్యాస్ సమస్యలు.. కొందరికీ జీర్ణ సమస్యలు వస్తాయి. మీరు గుండెల్లో మంట, గ్యాస్ సమస్యలతో బాధపడుతుంటే యాలకులని తినొచ్చు. దీనికోసం యాలకుల నీరు త్రాగడం, యాలకులని నమిలి ఆ రసాన్ని తినండి. దీని వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. బరువు తగ్గడం.. అధిక బరువు తగ్గాలనుకునేవారు మంచి రిజల్ట్స్ కోసం యాలకులని



వాడొచ్చు. వీటిని నీటిలో వేసి మరిగించి తాగొచ్చు. దీని వల్ల అదనపు కొవ్వుని కరిగిస్తుంది. బరువు తగ్గేందుకు ఓ గ్లాసు నీటిలో రెండు యాలకులు వేసి రాత్రంతా నానబెట్టాలి. ఆ తర్వాత మరుసటి రోజు పరగడపున తాగితే బరువు తగ్గడం ఈజీ అవుతుంది. రక్త ప్రసరణ.. కొందరు టీ చేసేటప్పుడు యాలకు వాడతారు. టీ మరిగేటప్పుడు యాలకులు వేయాలి. దీని వల్ల ఈ టీ తాగితే రక్త ప్రసరణ పెరుగుతుంది. మన శరీరంలోకి రక్తం సరిగ్గా ప్రసరణ జరిగితేనే శరీర పనితీరు సక్రమంగా జరుగుతుంది. రక్తం సరిగ్గా ప్రవహిస్తేనే రక్తనాళల్లో అడ్డంకులు లేకుండా ప్రవహిస్తుంది. ఇది గుండెపోటు, స్ట్రోక్ వంటి ఆరోగ్య సమస్యల్ని తగ్గిస్తుంది. మూత్ర సమస్యలు.. మూత్ర విసర్జన సరిగ్గా





లేకపోతే అది ఆరోగ్యంపై ఎక్కువగా ఎఫెక్ట్ చూపిస్తుంది. ముఖ్యంగా కిడ్నీల ఆరోగ్యంపై. కొన్నిసార్లు మూత్రాన్ని ఆపుకుంటారు. దీనివల్ల కొన్ని సమస్యలు వస్తాయి. కిడ్నీల్లో రాళ్ళ వంటి సమస్య ఉంటే కూడా మూత్ర విసర్జన సరిగ్గా జరగదు. ఈ సమస్య దూరమవ్వాలంటే యాలకులు తినాలి. దీని వల్ల మూత్రంలో చీము వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయి.

---

# మీ గుండె, లివర్ ఆరోగ్యంగా ఉంటాయ్..!

పంపర పనస.. బత్తాయిలకు అన్నయ్యాల్లా ఉంటాయ్. ఈ పండ్లలో పోషకాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి డైట్‌లో చేర్చుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

ఈ పండు తింటే.. మీ గుండె, లివర్ ఆరోగ్యంగా ఉంటాయ్..! పంపర పనస.. చూడటానికి బత్తాయి, నారింజకాయల్లా ఉంటుంది. కానీ దీని సైజ్ వాటితో పోలిస్తే పెద్దగా ఉంటుంది. మన తెలుగు రాష్ట్రాల్లో ఈ పండ్లు ఎక్కువగా లభిస్తాయి, అదీ సీతాకాలంలో ఇవి విరివిగా కనిపిస్తాయి. పంపర పనసలో దానిమ్మ గింజల రంగు, తెల్లని తొనలు కూడా ఉంటాయి. దీని ముత్యాలు.. తీయగా, పుల్లగా ఉండి టేస్ట్‌గా ఉంటాయి. ఈ పండులో పోషకాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇందులో విటమిన్6, విటమిన్, విటమిన్, విటమిన్ సి, పొటాషియం, మెగ్నీషియం, ఫైబర్ వంటి పోషకాల పోషకాలు మెండుగా ఉంటాయి. వ్యవస్థాపకురాలు ఎండోలిస్టిక్ న్యూట్రిషనిస్ట్ ప్రియాంషీ భట్నాగర్ పంపర పనస ఆరోగ్య ప్రయోజనాల గురించి మనకు వివరించారు.

విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది.. పంపర పనసలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఒక పండు పంపర పనసలో రోజువారీ మనకు అవసరమైన విటమిన్ సి ఉంటుంది. గాయాలు త్వరగా మానడానికి, రోగనిరోధక శక్తి పెరగడానికి, విరిగిన ఎముకలు త్వరగా అతుక్కోవడానికి విటమిన్ సి ఉపయోగపడుతుంది. కణాంతరాల్లో కొల్లాజెన్ ఏర్పడటానికి దోహదపడుతుంది. దంతాలలో డెంటిన్ అనే పదార్థం ఏర్పడటానికి సహాయపడుతుంది. విటమిన్ సి మానసిక స్థితినీ మెరుగు పరుస్తుంది. హుషారు, ఉత్సాహాన్ని కలిగిస్తుంది. విటమిన్ సి మెదడులో నాడీసమాచార వాహికల ఉత్పత్తికి తోడ్పడుతుంది.?%ఎఎజూశ్ప్రఎతీశఉఎఅంఎ ంఎఎజూ– శీఎం%: పెద్దవారికి థైరాయిడ్ ఉంటే.. ఈ లక్షణాలు కనిపిస్తాయ్..!

గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.. పంపర పనసలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. పొటాషియం రక్తపోటును కంట్రోల్ ఉంచడానికి సహాయపడుతుంది. ఇది గుండె పనితీరును మెరుగుపరుస్తుంది, గుండె సమస్యల ముప్పును తగ్గిస్తుంది. పొటాషియం చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా తగ్గిస్తుంది. తద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.





బరువు తగ్గుతారు.. పంపర పనసలో కేలరీలు తక్కువగా ఉంటాయి, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఫైబర్ మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. తద్వారా చిరుతిండ్లు ఎక్కువగా తినకుండా నియంత్రిస్తుంది. పంపర పనస బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కూడా కంట్రోల్‌లో ఉంచుతుంది.

జీర్ణక్రియకు మేలు చేస్తుంది.. పంపర పనసలో.. ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. ఫైబర్ పేగు కదలికలను ప్రోత్సహిస్తుంది, ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను ప్రోత్సహిస్తుంది.



లివర్ ఆరోగ్యానికి మంచిది.. పంపర పనస పండులో.. విటమిన్‌సి, నరింగెనిన్, నారింగిన్, లైకోపీన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ పండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు... లివర్ పనితీరును మెరుగుపరు స్తాయి. ఇవి లివర్‌ని డీటాక్స్ చేయడానికి, శరీరం నుంచి వ్యర్థాలు, టాక్సిన్స్‌ను తొలగిస్తుంది. పంపర పనసలో సమృద్ధిగా ఉండే.. విటమిన్ సి గాయాలు మానడానికి తోడ్పడుతుంది. విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. అదనంగా, ఈ పండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఇన్ఫెక్షన్లను నివారించడానికి తోడ్పడతాయి.





# గ్రీన్ సిగ్నల్..?

టాలీవుడ్ హీరో నితిన్ చాలాకాలంగా సక్సెస్ కోసం కష్టపడుతున్నారు. 'భీష్మ' తర్వాత మళ్లీ ఆ రేంజ్ హిట్టు కోసం పట్టువదలని విక్రమార్కుడిలా ప్రయత్నిస్తూనే ఉన్నారు. గడిచిన ఐదేళ్లలో ఏడు సినిమాలు చేస్తే.. వేటికవే బాక్సాఫీస్ దగ్గర డిజప్పాయింట్ చేశాయి. గతేడాది వచ్చిన 'రాబిన్ హుడ్', 'తమ్ముడు' సినిమాలపై నితిన్ తో పాటుగా ఆయన అభిమానులు కూడా బోలెడన్ని ఆశలు పెట్టుకున్నారు, కానీ రెండూ డిజాస్టర్లుగా మారాయి. దీంతో ఈసారి ఎలాంటి సినిమా చేస్తాడు? ఎవరితో చేస్తాడు? అనేది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో నితిన్ బ్యాక్ టూ బ్యాక్ రెండు చిత్రాలకు కమిట్ అయ్యారు.

వర్సటైల్ డైరెక్టర్ వీఐ ఆనంద్ దీనికి దర్శకత్వం వహించనున్నారు. పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాస సిల్వర్ స్క్రీన్‌పై శ్రీనివాస చిట్టూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇదొక సైన్స్ ఫిక్షన్ ఎంటర్‌టైనర్. సినీ ప్రేక్షకులకు ఇప్పటి వరకు చూడని సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించే సినిమా ఇదని చెబుతున్నారు. అయితే ఈ సినిమాలో నితిన్ పాత్రకు సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ చక్కర్లు కొడుతోంది.

నితిన్ 36' సినిమా సైన్స్ ఫిక్షన్ జోనర్ లో అన్నదమ్ముల కథాంశంతో తెరకెక్కుతోందని టాక్ వినిపిస్తోంది. అంతేకాదు ఇందులో నితిన్ ద్విపాత్రాభినయం చేయనున్నారని అంటున్నారు. నితిన్ గతంలో కె.రాఘవేంద్రరావు దర్శకత్వంలో 'అల్లరి బుల్లోడు' అనే సినిమాలో డబుల్ రోల్ చేశారు. 2005లో వచ్చిన ఈ చిత్రం ఫ్లాప్ అయింది. రెండు దశాబ్దాల తర్వాత మరోసారి డ్యూయల్ రోల్ లో కనిపించబోతున్నారని ఓ న్యూస్ బయటకి వచ్చింది.

వీఐ ఆనంద్ సినిమా రెగ్యులర్ షూట్ స్టార్ట్ కాకముందే, నితిన్ మరో దర్శకుడికి ఓకే చెప్పారని తెలుస్తోంది. గీతా ఆర్ట్స్ బ్యానర్ లో 'ఆయ్' అనే సినిమాతో డైరెక్టర్‌గా పరిచయమైన అంజి కె. మణిపుత్ర.. డెబ్యూతోనే మంచి హిట్టు కొట్టాడు. అతడు ఇటీవల నితిన్ కు ఓ స్టోరీ నేరేట్ చేశారట. అది నచ్చడంతో హీరో సైడ్ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిందని అంటున్నారు. ఈ ప్రాజెక్ట్ ని నితిన్ తన స్వంత బ్యానర్ శ్రేష్ఠ మూవీస్ లో చేయాలని ఆలోచిస్తున్నారట. మరి వీఐ ఆనంద్, అంజి కథల్లో ముందుగా ఏది సినిమాగా రెడీ అవుతుందో చూడాలి.



# నటించాలని ఉంది

టాలీవుడ్‌లో కొన్ని దశాబ్దాలుగా తనదైన శైలి, అభిమానుల అపారమైన ప్రేమతో నందమూరి బాలకృష్ణ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. వయసుతో సంబంధం లేకుండా ఆయనలో కనిపించే ఎనర్జీ, డైలాగ్ డెలివరీ, మాస్ ఆరా ఇప్పటికీ అదే స్థాయిలో కొనసాగుతోంది. బాలయ్య సినిమా రిలీజ్ అంటే థియేటర్‌లో పండగ వాతావరణం కనిపిస్తుంది. అభిమానులతో ఆయనకు ఉన్న అనుబంధం, తెరపై చూపించే మాస్ పవర్, బయట చాలా సింపుల్‌గా కనిపించే ఆయన వ్యక్తిత్వం బాలయ్య క్రేజ్‌ను ఇంకా పెంచుతూనే ఉన్నాయి. అందుకే కొత్త తరం హీరోయిన్ల నుంచీ, ఒకప్పుడు స్టార్ హీరోయిన్ల వరకు అందరూ ఆయనతో మళ్లీ స్క్రీన్ షేర్ చేసుకోవాలని కోరుకుంటుంటారు.

ఇటీవల అదే విషయాన్ని మరోసారి గుర్తు చేశారు సీనియర్ నటి లయ . తాజాగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో బాలకృష్ణతో తన అనుభవాలను ఆమె ఎంతో ఉత్సాహంగా షేర్ చేశారు. "బాలయ్య గారు సెట్లో ఉన్నారంటే వాతావరణమే మారిపోతుంది. ఆయన చాలా డిసిప్లిన్‌తో ఉంటూనే, చుట్టూ ఉన్నవారిని నవ్విస్తూ పాజిటివ్ ఎనర్జీ పంచుతారు. ఆయనతో కలిసి పని చేయడం నా కెరీర్‌లో ఒక మధుర జ్ఞాపకం" అని లయ చెప్పిన మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అవకాశం వస్తే మళ్లీ ఆయనతో నటించాలని తనకు కోరికగా ఉందని కూడా ఆమె తెలిపారు. ఈ వ్యాఖ్యలపై నెటిజన్లు స్పందిస్తూ.. "బాలయ్య అంటే అలాగే ఉంటుంది మరి" అంటూ కామెంట్లు చేస్తున్నారు. బాలకృష్ణ,లయ కలయికలో వచ్చిన చిత్రం విజయేంద్ర వర్మ . 2004 డిసెంబర్ 15న విడుదలైన ఈ చిత్రానికి స్వర్ణ సుబ్బారావు దర్శకత్వం వహించగా, కొండా కృష్ణంరాజు నిర్మాతగా వ్యవహరించారు. అయితే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయింది. అయితే షూటింగ్ సమయంలో బాలయ్యతో ఉన్న అనుబంధం, సెట్స్‌లో జరిగిన సరదా క్షణాలను లయ ఇప్పటికీ గుర్తు చేసుకోవడం విశేషం.

# అప్పుడు ఇప్పుడు

కొత్త చిత్రాలు వస్తున్నా.. బాక్సాఫీసు దగ్గర పోటీ పెరుగుతున్నా 'ధురంధర్' చిత్రం హవా ఇంకా కొనసాగుతూనే ఉంది. రణ్‌వీర్ సింగ్, అక్షయ్ ఖన్నా , సంజయదత్ తదితరులు నటించిన ఈ చిత్రం జోరు తగ్గకుండా రెండు నెలలుగా బాక్సాఫీసు దగ్గర సందడి చేస్తూనే ఉంది. ఓటీటీలో వచ్చిన తర్వాత వసూళ్లు కొంత మేరకు తగ్గాయి కానీ బాక్సాఫీసు దగ్గర ఆ ప్రభావం అలాగే ఉంది. రూ. 280 కోట్లు బడ్జెట్‌తో తయారైన 'ధురంధర్' చిత్రం ఇప్పటికే రూ. 1304.5 కోట్లు వసూలు చేసి టాప్ ఫోర్ గ్రాసర్స్‌లో ఒకటిగా నిలిచింది.


ఆరు గల్ఫ్ దేశాల్లో ఈ సినిమాను నిషేధించారు కానీ లేకపోతే మరో రూ. వంద కోట్లు అదనంగా వసూలు చేసి ఉండేదేమో. చిత్ర నిర్మాత జ్యోతి దేశ్‌పాండే తమ సినిమా సక్సెస్ పై ఆనందం వ్యక్తం చేస్తూ 'యాభై ఏళ్ల క్రితం వచ్చిన 'షోలే' సినిమాను జనం పదేపదే చూశారు. అందులో నటుల గురించి, డైలాగుల గురించి ఎంతో చెప్పుకున్నారు. మళ్లీ ఇంతకాలానికి 'ధురంధర్' చిత్రానికి అటువంటి ఘనత దక్కింది. రెండు నెలలుగా మా సినిమాను చూసిన వాళ్లే మళ్లీ మళ్లీ చూశారు. ఇటువంటి రికార్డు మరే చిత్రానికీ లేదని చెప్పగలను. ఈ విజయం మాది కాదు.. ప్రేక్షకులది. డబ్బుతో కొనలేని విజయం ఇది' అని అన్నారు.

మార్చి 19న విడుదలయ్యే 'ధురంధర్ 2' చిత్రం మీద జ్యోతి పూర్తి నమ్మకంతో ఉన్నారు. ఆదిత్య ధర్ దర్శకత్వంలో 'ధురంధర్' చిత్రం రెండు భాగాలను ఒకేసారి షూట్ చేశాం. అయితే మొదటి భాగం విజయం సాధించి ఉండకపోతే రెండో భాగం విషయం మరచిపోయే వాళ్లం. కానీ మా సినిమా హిట్ అవుతుందనే నమ్మకం ముందు నుంచీ ఉంది. రెండో భాగం మరింత ఆకట్టుకుంటుందని నా నమ్మకం. అందుకే ఐదు భాషల్లో ఒకేసారి విడుదల చేస్తున్నాం' అని చెప్పారు జ్యోతి పాండే. మార్చి 19న 'ధురంధర్ 2' తెలుగులోనూ విడుదల





# వివాదంలో...



కన్నడ స్టార్ హీరో యష్ కథానాయకుడిగా నటిస్తున్న భారీ చిత్రం 'టాక్సిక్' మొదటి నుంచే భారీ అంచనాలతో వార్తల్లో నిలుస్తోంది. KGF సిరీస్ తర్వాత యష్ నుంచి వస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తి నెలకొంది. డార్క్, ఇంటెన్స్ టోన్‌తో రూపొందుతున్న ఈ సినిమాను అంతర్జాతీయ ప్రమాణాలతో తెరకెక్కిస్తున్నామని మేకర్స్ ఇప్పటికే స్పష్టం చేశారు. అయితే విడుదలకు ముందే ఈ చిత్రం వరుస వివాదాల్లో చిక్కుకోవడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రానికి మలయాళ దర్శకురాలు గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. విజువల్స్, కథన శైలి పరంగా కొత్త అనుభూతిని అందించేలా టాక్సిక్‌ను రూపొందిస్తున్నట్లు యూనిట్ చెబుతోంది. టెక్నికల్ టీమ్ విషయంలోనూ ఎక్కడా రాజీ పడకుండా, వరల్డ్ క్లాస్ టెక్నిషియన్లను తీసుకున్నారు. సినిమాటోగ్రఫీ, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, ప్రొడక్షన్ డిజైన్ అన్నీ కలిసి ఈ సినిమాకు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలవనున్నాయని యూనిట్ చెబుతోంది. 'టాక్సిక్'లో యష్ ఇప్పటివరకు చూడని డిఫరెంట్ షేడ్‌లో కనిపించనున్నారని టీజర్ ద్వారా క్లారిటీ వచ్చింది.

అయితే తాజాగా 'టాక్సిక్' సినిమా తీవ్ర వివాదంలో చిక్కుకుంది. బెంగళూరులోని పీణ్య,జలహళ్లి ప్రాంతం సమీపంలో షూటింగ్ జరుపుకున్న సమయంలో అటవీ భూమిలో వేలాది చెట్లను అక్రమంగా నరికివేశారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. మొదట ఆరోపణలుగా వినిపించిన ఈ అంశం ఇప్పుడు నిజమని కర్ణాటక అటవీ శాఖ తేల్చడంతో పరిస్థితి మరింత తీవ్రమైంది. షూటింగ్ కోసం అనుమతి తీసుకున్నప్పటికీ, అనుమతి పరిమితులను దాటి అడవిలో చెట్లు నరికివేయడం నేరమని అటవీ శాఖ స్పష్టం చేసింది. ఈ విషయంపై అటవీ శాఖ మంత్రి స్వయంగా ఆ ప్రాంతాన్ని సందర్శించి ఫొటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వివాదం మరింత ముదిరింది.

చాలా రోజుల తర్వాత తాజాగా టాక్సిక్ యూనిట్‌పై అధికారికంగా ఎఫ్ఐఆర్ నమోదు కావడం ఇండస్ట్రీలో సంచలనంగా మారింది. సినిమా మేకర్స్‌తో పాటు, భూమిని లీజుకు ఇచ్చిన వ్యక్తులపైనా కేసులు నమోదు చేసినట్లు సమాచారం. చట్టపరమైన అనుమతులు లేకుండా అటవీ భూమిలో చెట్లను నరికివేయడం శిక్షార్హమైన నేరమని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ వ్యవహారం టాక్సిక్ విడుదలపై ప్రభావం చూపుతుందా? అనే చర్చలు కూడా మొదలయ్యాయి.





# పాన్ ఇండియా ప్రాజెక్ట్

టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం కెరీర్ ప్రస్తుతం ఫుల్ స్వింగ్‌లో ఉంది. వరుస ఫెయిల్యూర్స్ తర్వాత సరైన కమ్‌బ్యాక్ కోసం ఎదురుచూసిన కిరణ్... క, K- ర్యాంప్ చిత్రాలతో తన రేంజ్‌ను పూర్తిగా మార్చేసుకున్నాడు. ముఖ్యంగా 'క' మూవీతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు దక్కించుకోగా 'K-ర్యాంప్' అతడి కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచి మార్కెట్‌ను మరింత పెంచింది. ఈ విజయాలతో కిరణ్ అబ్బవరం ఇప్పుడు తన కెరీర్‌లో మరో భారీ అడుగు వేయడానికి సిద్ధమయ్యాడు. 'K-ర్యాంప్' మూవీ ప్రమోషన్స్ సమయంలోనే పాన్ ఇండియా సినిమా చేయబోతున్నట్లు ప్రకటించిన కిరణ్ ఇప్పుడు ఆ ప్రాజెక్ట్‌ను అధికారికంగా సెట్స్‌పైకి తీసుకెళ్లనున్నట్లు తెలుస్తోంది. బాలీవుడ్‌కు చెందిన ప్రేరణా అరోరా, జీ స్టుడియోస్ అధినేత ఉమేష్ బన్సాల్ కలిసి ఈ భారీ పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మించనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌కు కీర్తన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కిరణ్ కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఈ సినిమా, మైథలాజికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనుందని సమాచారం.

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పురాణ గాథల ఆధారంగా రూపొందుతున్న ఈ కథలో భక్తి, భావోద్వేగాలు, డ్రామాతో పాటు హై-వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు కీలకంగా ఉండనున్నాయి. ఈ సినిమా కోసం మేకర్స్ సరికొత్త ప్రపంచాన్ని సృష్టించబోతున్నారని సమాచారం. వరల్డ్ క్లాస్ విజువల్స్, గ్రాండ్ వరల్డ్ బిల్డింగ్, అంతర్జాతీయ స్థాయి టెక్నికల్ వాల్యూస్‌తో సినిమాను రూపొందించేందుకు ప్రీ-ప్రొడక్షన్ పనులు ఇప్పటికే శరవేగంగా సాగుతున్నాయి. ఈ చిత్రానికి బాలీవుడ్‌కు చెందిన ఓ టాప్ డైరెక్టర్ దర్శకత్వం వహించనున్నారని తెలుస్తోంది.

మరోవైపు హీరోయిన్ సెలక్షన్ కూడా ఈ ప్రాజెక్ట్‌లో హాట్ టాపిక్‌గా మారింది. కిరణ్ అబ్బవరం చేస్తున్న తొలి పాన్ ఇండియా సినిమాలో బాలీవుడ్ బ్యూటీని తీసుకోవాలని మేకర్స్ ఆసక్తిగా ఉన్నారట. ఆమె డేట్స్ కుదరకపోతే టాలీవుడ్‌కు చెందిన స్టార్ హీరోయిన్‌ను ఎంపిక చేసే ఆలోచనలో ఉన్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. నటీనటులు, టెక్నికల్ టీమ్ విషయంలోనూ ఎలాంటి రాజీ పడకుండా, బెస్ట్ ఆఫ్ ది బెస్ట్‌ను తీసుకురావాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారని సమాచారం.

సెప్టెంబర్ నెలలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోందట. సినిమా టైటిల్, దర్శకుడు, తారాగణం, టెక్నికల్ టీమ్ వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారు. షార్ట్ ఫిల్మ్స్ ద్వారా కెరీర్ ప్రారంభించి 'రాజావారు రాణిగారు' చిత్రంతో హీరోగా మారాడు. ఆ తర్వాత SR కళ్యాణమండపం, వినరో భాగ్యము విష్ణుకథ వంటి సినిమాలతో మంచి గుర్తింపు సంపాదించాడు. అయితే 'క' సినిమా అతడి కెరీర్‌ను పూర్తిగా మలుపుతిప్పింది. ప్రస్తుతం చెన్నై లవ్ స్టోరీ, అలాగే 'క 2' సినిమాలతో బిజీగా ఉన్న కిరణ్.. ఇప్పుడు పాన్ ఇండియా ప్రాజెక్టును లైన్లో పెట్టడం ఆసక్తికరంగా మారింది.



# నవ్వులే నవ్వులు

తరుణ్ భాస్కర్, రైటర్-డైరెక్టర్ కశ్యప్ శ్రీనివాస్‌తో కలిసి మరో యూనిక్ మూవీతో రాబోతున్నారు. 'గాయపడ్డ సింహం' అనే టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సప్తస్వ మీడియా వర్క్స్, పిఓవి స్టోరీస్, జీ స్టూడియోస్ బ్యానర్లపై కళ్యాణ చక్రవర్తి మంథిన, భాను కిరణ్ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేష్ బన్సల్ నిర్మించారు. దర్శకుడు పవన్ సాదినేని ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈ వేసవిలో సినిమా విడుదల అవుతుందని మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. హీరో తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ,'కొంతమందికి అమెరికా వెళ్లాలని లక్ష్యం ఉంటుంది. కానీ వీసాలు చాలాసార్లు రిజెక్ట్ అవుతుంటాయి. దానికి చాలా నవ్వుకునే కారణాలు ఉంటాయి. నిజంగా అదొక ప్రపంచం.

ఇలాంటి కథతో కశ్యప్ వచ్చినప్పుడు విపరీతంగా ఎంజాయ్ చేశాను. ఆ యూనిక్ ట్రీట్మెంట్‌కి ఫిదా అయిపోయాను. ఆడియన్స్ కూడా ఫిదా అవుతారని నమ్మకం ఉంది. స్క్రీన్‌లో చూసినప్పుడు నవ్వుతూనే ఉంటారు. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. థియేటర్లలో లాఫ్ రైడ్ ఉంటుంది' అని అన్నారు. 'సినిమాని ఒక ఆడియన్‌గా విన్నాను. చాలా ఫన్నీగా ఉంటుంది. డైరెక్టర్ చాలా చక్కగా తీశారు' అని హీరోయిన్ ఫరియా అబ్దుల్లా చెప్పారు. డైరెక్టర్ కశ్యప్ మాట్లాడుతూ,'ఓ యూనిక్ కథతో మీ ముందుకు రాబోతున్నాం' అని తెలిపారు. నిర్మాతలు మాట్లాడుతూ,' ఈ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది.



# మరో సినిమా

'శంబాల' చిత్రంతో హిట్ అందుకున్నారు ఆది సాయి కుమార్ తాజాగా ఆయన హీరోగా, వేదిక హీరోయిన్‌గా నటించిన హారర్ థ్రిల్లర్ 'జంగిల్' . త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఫైడే పిక్చర్స్ బ్యానర్ మీద రాఘవ రెడ్డి పబ్బతి తెలుగులో విడుదల చేయడానికి సిద్ధమయ్యారు. థియేట్రికల్, శాటిలైట్, డిజిటల్ రైట్స్‌తో పాటు అన్ని హక్కులను ఫ్రైడే పిక్చర్స్ పొందటం విశేషం. ప్రస్తుతం 'జంగిల్' సినిమా పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. ఫైనల్ వీఎఫ్ఎక్స్ వర్క్స్ శరవేగంగా కొనసాగుతున్నాయి. సరికొత్త కథనం, ఒళ్లు గగుర్పొడిచే నేపథ్యం, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమా రూపొందింది. ఆది సాయికుమార్ పూర్తిగా భిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. వేదిక పాత్ర సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. హారర్‌తో పాటు సస్పెన్స్, థ్రిల్లర్ అంశాలను సమపాళ్లలో మేళవించిన ఈ సినిమా ప్రేక్షకులను చివరి వరకు కట్టిపడేస్తుంది. త్వరలో ఫస్ట్ లుక్, ట్రైలర్ ను విడుదల చేస్తాం' అని మేకర్స్ తెలిపారు.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.